WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : సోమవారం, 15 ఏప్రిల్ 2024

సంపుటి: 14, సంచిక: 10, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## శ్రీరామ నవమి వేళ... అయోధ్యకు
## 1,11,111 కిలోల లడ్డూలు



02



## రామ్‌లల్లా వెండి నాణెం విడుదల

అయోధ్య ఏప్రిల్ 14 (నిఘా న్యూస్): అయోధ్యలో కొత్త రామాలయం ప్రారంభమైన తర్వాత –మిగతా 2వ పేజీలో

# ఏపీలో రాళ్ల రాజకీయం

ఏపీలో రాళ్లదాడి ఘటనలు కలవరం రేపుతున్నాయి. వరుసగా రాజకీయ నేతలపై రాళ్లదాడులు జరుగుతున్నాయి. శనివారం సీఎం వైఎస్ జగన్ మీద జరిగిన రాళ్ల దాడి ఘటన మరువకముందే దాడికి యత్నించారు. ఆదివారం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మీద రాళ్లదాడి జరిగింది. గాజువాకలో చంద్రబాబు మీద గుర్తు తెలియని వ్యక్తి రాయి విసిరి పారిపోయాడు. అయితే ఈ ఘటనలో చంద్రబాబు ఎలాంటి గాయాలు కాలేదు. ఇక పోలీసుల వైఫల్యం వలనే రాళ్లదాడి జరిగిందన్న చంద్రబాబు.. ఇలాంటి చర్యలకు తాను భయపడే రకంగా కాదని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద రాయి విసిరారు. గుంటూరు జిల్లా తెనాలిలో పవన్ కళ్యాణ్ వారాహి విజయభేరి యాత్రలో ఈ ఘటన జరిగింది. ఘటనతో వెంటనే అప్రమత్తమైన జనసైనికులు రాయి విసిరిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు.



**నేతల విమర్శలు ప్రతి విమర్శలను దాటి రాళ్లేసుకునే వరకు చేరుకున్న రాజకీయం ఎక్కడికి చేరుకుంటుందని ఆందోళన**

## జగన్‌పై రాయి దాడి: సిట్ ఏర్పాటు

### టీడీపీ హత్యాయత్నానికి పాల్పడిందన్న వైసిపి

### సెల్‌ఫోన్ ఆధారంగా నిందితుడిని గుర్తించే పనిలో పోలీసులు

**విజయవాడ ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** జగన్ కణతకు గురిపెట్టి షార్ప్ షూటర్‌తో టీడీపీ హత్యాయత్నానికి పాల్పడిందని ఆరోపిస్తోంది. అది మరో చోట తగిలి ఉంటే ప్రమాదం ఊహాకే అంది ఉండేది కాదంటోంది. ఈ ఘటనపై ఎన్నికల సంఘం విచారణకు ఆదేశించాలని కోరుతూ ఇప్పటికే వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు. కాగా సీఎం జగన్‌పై దాడి ఘటనకు సంబంధించి విజయవాడ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సీఎం జగన్‌పై దాడి కేసులో కీలక ఆధారాలు సేకరిస్తున్నారు. ప్రధానంగా సెల్‌ఫోన్ డేటా ఆధారంగా నిందితుడిని గుర్తించే పనిలో పడ్డారు. దానిలో భాగంగా గంగానమ్మ గుడి ప్రాంతంలో కాల్‌డేటా డంప్‌ను ఫిల్టర్ –మిగతా 2వ పేజీలో

## ప్రజాగళం సభలో....
## చంద్రబాబుపైనా రాయి

### గాజువాక ప్రజాగళం సభలో జరిగిన ఘటన

### టీడీపీ కార్యకర్తలు పట్టుకునేలోగా పరారైన నిందితుడు

**విశాఖపట్నం ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** ఏపీలో రాజకీయ నేతలపై రాళ్లదాడులు కలకలం రేపుతున్నాయి. శనివారం సీఎం వైఎస్ జగన్ మీద గుర్తు తెలియని వ్యక్తులు రాయి విసరగా ఆదివారం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు –మిగతా 2వ పేజీలో





## పవన్ పైకి... దూసుకొచ్చిన రాయి

### నిందితుడిని గుర్తించి పోలీసులకు అప్పగించిన జనసైనికులు

### తెనాలిలో జరిగిన వారాహి విజయభేరి యాత్రలో ఘటన

*గుంటూరు ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):* ఏపీలో ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ అనూహ్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. శనివారం సీఎం జగన్ మోహన్ రెడ్డి మీద రాయి దాడి జరగ్గా ఆదివారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీదకు ఓ వ్యక్తి రాయి విసిరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పవన్ కళ్యాణ్ గుంటూరు జిల్లా తెనాలిలో పర్యటిస్తున్నారు. తెనాలిలో వారాహి విజయభేరి –మిగతా 2వ పేజీలో

## ముందస్తు ప్రణాళికతోనే జగన్‌పై దాడి: సజ్జల



**విజయవాడ ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** సీఎం జగన్‌పై రాళ్ల దాడి దారుణమని.. ఈ ఘటనను వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సీఎం జగన్‌పై రాళ్ల దాడికి పాల్పడ్డారని, ఇది పిరికిపందల చర్య అంటూ మండిపడ్డారు. ఆదివారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కొంచెం పక్కకు తగిలి ఉంటే ప్రాణానికే ప్రమాదం జరిగేది. కొంచెం కిందకు తగిలిఉంటే –మిగతా 2వ పేజీలో



## దేశం పునాదుల... బలోపేతమే లక్ష్యం



### మోదీ గ్యారంటీ 24 క్యారెట్ల బంగారం : రాజ్‌నాథ్ సింగ్

### భాజపా మేనిఫెస్టో సంకల్ప పత్ర విడుదల

### మరో ఐదేళ్లపాటు ఉచిత బియ్యం

### గరీబీ యువశక్తి, అన్నదాత, నారీశక్తి ఎదుగుదలే లక్ష్యం

### మోదీ నేతృత్వంలో అభివృద్ధి పరుగులు : నడ్డా

**న్యూఢిల్లీ ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేసింది. సంకల్ప్ పత్ర పేరుతో బీజేపీ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్, రక్షణ –మిగతా 2వ పేజీలో

## అబద్దాలతో నిండిన
## బిజెపి మేనిఫెస్టో

### నిరుద్యోగం, ద్రవ్యోల్బణాన్ని కాషాయ పార్టీ పట్టించుకోలేదు




**న్యూఢిల్లీ ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** 2024 లో జరగబోయే లోక్‌సభ ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టోపై ప్రతిపక్షాలు ఆదివారం ఆరోపించాయి. ఎన్నికల పత్రంలో చేసిన వాగ్దానాలు 'అబద్ధాలతో నిండి ఉన్నాయి. అలాగే అవి అవిశ్వసనీయమైనవి అని ఆరోపించాయి. మేనిఫెస్టోలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణాన్ని కాషాయ పార్టీ పట్టించుకోలేదని ఆరోపించారు. బీజేపీ మేనిఫెస్టోలో పేదలు, యువకులు, రైతులు, మహిళలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల పత్రాన్ని విడుదల చేస్తూ., తమ ప్రభుత్వం ఏకరూప పౌర నియమావళిని (యూసీసీ) అమలు చేస్తామని, ఏకకాలంలో –మిగతా 2వ పేజీలో



## నిరుద్యోగం.. అధిక ధరలను
## పట్టించుకోని మోడీ

### జలోర్ సభలో ప్రధాని నరేంద్ర మోదీపై ప్రియాంక సంచలన వ్యాఖ్యలు

**ఝాలోర్ ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టోలో ప్రజలకు ఉపయోగపడే విషయాలు పెద్దగా లేవన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ. అశోక్ గెహ్లాత్ ముఖ్యమంత్రి పదవి నుంచి దిగగానే, రాజస్థాన్‌లో సంక్షేమ పథకాలు ఆగిపోయాయని ప్రియాంక గుర్త చేశారు. ప్రజాసమస్యల నుంచి దృష్టి మరల్చడంలో ప్రధాని మోదీ ఆరితేరారని విమర్శించారు.రాజస్థాన్‌లో ప్రభుత్వం మారగానే అశోక్ గెహ్లాత్ చేపట్టిన పథకాలన్నీ ఆగిపోయాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. దేశ నాయకత్వాన్ని నిర్ణయించే ఎన్నికల్లో ఎంతో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఝాలోర్ కాంగ్రెస్ ఎన్నికల సభలో ప్రియాంక గాంధీ మాట్లాడారు. ప్రధాని కాసేపు గాల్లో ఎగురుతారని, కాసేపు సముద్రపు అడుగుకు వెళ్తారని, అలాంటి పనుల వల్ల సాధారణ ప్రజలకు ఏం –మిగతా 2వ పేజీలో




## ఫోన్ రిపేరుకు ఇచ్చి...పోలీసులకు చిక్కిన
## బెంగళూరు నిందితులు



**కోల్‌కతా ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** బెంగళూరులోని రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో ఇద్దరు కీలక నిందితులను జాతీయ విచారణ సంస్థ ఇటీవల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే, మార్చి 1న చోటుచేసుకున్న ఆ ఘటన అనంతరం పారిపోయిన నిందితులు నెలన్నర రోజులుగా వివిధ రాష్ట్రాల్లో తప్పించుకు తిరిగారు. ఈ క్రమంలో 35 సిమ్‌లు, ఫేక్ ఆధార్, డ్రైవింగ్ లైసెన్సులతో దర్యాప్తు సంస్థలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ చివరకు ఓ సెల్‌ఫోన్‌ను –మిగతా 2వ పేజీలో

## శ్రీరామ నవమి వేళ... అయోధ్యకు 1,11,111 కిలోల లడ్డూలు

మీర్జాపూర్ ఏప్రిల్ 14 (నిఘా న్యూస్): అయోధ్యలో రామ మందిరం నిర్మాణం తర్వాత తొలిసారి జరుగుతున్న శ్రీరామనవమి వేడుకల్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 17న జరగనున్న ఉత్సవాల్లో రాములోరి ప్రసాదంగా భక్తులకు పంచేందుకు భారీ సంఖ్యలో లడ్డూలను తయారు చేస్తున్నారు. ఇందులో భాగంగా 1,11,111 కిలోల లడ్డూలను రామాలయానికి పంపనున్నట్లు యూపీలోని మీర్జాపూర్‌లో దేవ్‌రహా హాన్స్ బాబా ట్రస్టు వెల్లడించింది. కాశీ విశ్వనాథ్ లేదా తిరుపతి వేంకటేశ్వరస్వామి వంటి ఆలయాలకు ప్రతి వారం తాము లడ్డూ ప్రసాదాన్ని పంపుతామని ట్రస్టీ అతుల్ కుమార్ సక్సేనా వెల్లడించారు. జనవరి 22న అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం జరిగిన రోజు సైతం ఈ ఆశ్రమం నుంచి 40వేల కిలోల లడ్డూ ప్రసాదం పంపినట్లు ఆయన తెలిపారు.

## రామ్‌లల్లా వెండి నాణెం విడుదల

(మొదటిపేజీ తరువాయి)

రామ్‌లల్లాను దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలి వస్తున్నారు. ఇక, ఇక్కడి వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. అయోధ్యకు వచ్చి రామ్‌లల్లా దర్శనం చేసుకోలేని వారు ఆన్‌లైన్‌లో ప్రసాదాన్ని ఆర్డర్ చేసుకుంటున్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం 50 గ్రాముల అయోధ్య రామాలయ వెండి నాణేలను ప్రజలకు విక్రయించేందుకు రిలీజ్ చేశారు. కాగా, 50 గ్రాముల బరువున్న ఈ నాణెం ధర 5,860 రూపాయలు మాత్రమే. ఇది 999 స్వచ్ఛమైన వెండితో తయారు చేసినట్లు పేర్కొన్నారు. దీన్ని ఎస్‌పీఎంసీఐసీ ఎల్ఐ వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ నాణెంలో ఒక వైపు రామ్ లల్లా విగ్రహం, మరొక వైపు రామాలయ ఫోటో కనిపిస్తుంది. ఆలయంలోని రామ్‌లల్లా విగ్రహాన్ని శిల్పి అరుణ్ యోగి రాజ్ రూపొందించగా.. ఈ నాణెం కొనుగోలు చేసిన వారు ఇంటిలోని పూజా మందిరంలో ఉంచవచ్చు.లేదా ఎవరికైనా గిఫ్ట్ గా ఇవ్వొచ్చని రామ మందిర ట్రస్ట్ చెప్పింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత జనవరి 22వ తేదీన అయోధ్య రామాలయంలో రామ్‌లల్లా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

## జగన్‌పై రాయి దాడి : సిట్ ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు పోలీసులు. దాడి జరిగిన ప్రాంతంలోని గత 15 రోజుల అనుమానాస్పద కదలికలపై ఫోకస్ పెట్టారు. అటు.. ప్రత్యక్ష సాక్షుల నుంచి కూడా సమాచారం సేకరిస్తున్నారు. ఇప్పటికే.. పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు పోలీసులు.

ఇప్పటికే.. వెల్లంపల్లి ఫిర్యాదుతో ఐపీసీ 307 సెక్షన్ కింద హత్యాయత్నంతోపాటు నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు విజయవాడ పోలీసులు. దాడి ఘటనపై దర్యాప్తునకు 20 మందితో ఆరు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. పోలీసు ఉన్నతాధికారులు.కాగా.. సీఎం జగన్ మోహన్ రెడ్డిపై దాడి ఘటనపై సిట్ ఏర్పాటు చేస్తూ సీపీ క్రాంతి రాణా టాటా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో విచారణకు ఆదేశించినట్లు తెలిపారు.

ఇప్పటికే సీసీ ఫుటేజ్ స్వాధీనం చేసుకున్నారు. స్కూల్, టెంపుల్ మధ్య ఓపెన్ ప్లేస్ నుంచి సీఎం జగన్‌పై దాడి జరిగినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. దాడి సమయంలో భారీ శబ్దం వచ్చిందని స్థానికులు చెప్తున్న నేపథ్యంలో ఘటనా స్థలంలో సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. ఎయిర్‌గన్‌తో దాడి జరిగిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అటు.. సింగ్‌నగర్ వివేకానంద స్కూల్ పరిసరాలను డ్రోన్‌తో వీడియో రికార్డ్ చేశారు. ఎక్కడి నుంచి దాడి జరిగింది, నిందితులు ఎటు పోయారనే దానిపై ప్రత్యేక బృందాలతో స్పెషల్ ఫోకస్ పెట్టారు. విజయవాడ పోలీసులు

## ప్రజాగళం సభలో.... చంద్రబాబుపైనా రాయి



(మొదటిపేజీ తరువాయి)

మీద ఆకతాయిలు రాళ్లు విసిరారు. అలాగే తెనాలిలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద సైతం రాళ్లదాడి జరిగింది. రాళ్లదాడి ఘటనల్లో జగన్ గాయపడగా అదృష్టవశాత్తూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌కు ఎలాంటి గాయాలు కాలేదు.

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న ప్రజాగళం సభలో తీవ్ర కలకలం రేగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు ఆదివారం సాయంత్రం గాజువాకలో పర్యటించారు. గాజువాకలో జరిగిన ప్రజాగళం సభలో పాల్గొన్నారు. అయితే చంద్రబాబు ప్రసంగించే సమయంలో ఓ దుండగుడు ఆయనపైకి రాయి విసిరారు. చంద్రబాబు ఉన్న ప్రజాగళం వాహనం వెనుకవైపు నుంచి ఆగంతకుడు రాయి విసిరారు. అయితే ఈ ఘటనలో చంద్రబాబుకు ఎలాంటి గాయాలు కాలేదు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది దుండగుణ్ని పట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే అతను పారిపోయాడు. ఈ నేపథ్యంలో రాయి విసిరిన వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

మరోవైపు తనపైకి రాయి విసరటంపై చంద్రబాబు మండిపడ్డారు. పోలీసుల వైఫల్యంతోనే ఈ ఘటన జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చీకట్లో సీఎం జగన్‌పై గులకరాయి పడిందని.. ఇవాళ కరెంట్ ఉన్నప్పుడే తనపై రాయి విసిరారంటూ చంద్రబాబు మండిపడ్డారు. తెనాలిలో పవన్ కళ్యాణ్ మీద కూడా రాళ్లు వేశారన్న చంద్రబాబు. దీని వెనుక గంజాయి బ్యాచ్, బ్లేడ బ్యాచ్ హస్తం ఉన్నట్లు ఆరోపించారు. గతంలో కూడా తనపై రాళ్లు వేశారన్న చంద్రబాబు. క్లైమోర్ మైన్స్‌కే భయపడని వ్యక్తిని రాళ్లకు భయపడతానా అని అన్నారు.

మరోవైపు విజయవాడలో సీఎం జగన్ మీద జరిగిన రాళ్లదాడి తాము చేయించినట్లు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని చంద్రబాబు విమర్శించారు. రాళ్లు విసిరిన వారిపై చర్యల తీసుకోవాలనిడిమాండ్ చేశారు. రాళ్ల దాడులు జరుగుతుంటే పోలీసులు, నిఘావర్గాలు ఏం చేస్తున్నాయని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.


## ఫోన్ రిపేరుకు ఇచ్చి... పోలీసులకు చిక్కిన బెంగళూరు నిందితులు

(మొదటిపేజీ తరువాయి)

రిపేర్‌కు ఇచ్చి పోలీసులకు దొరికిపోవడం గమనార్హం. కోల్‌కతాలో అరెస్టైన ముసావిర్ హుస్సేన్ షాజిబ్, అబ్దుల్ మథీన్ అహ్మద్ తాహాలను ఎన్ఐఏ కీలక నిందితులుగా అనుమానిస్తోంది. దాడి తర్వాత ఈ ఇద్దరు నిందితులు అనేక రాష్ట్రాలు తిరుగుతూ చివరకు పశ్చిమ బెంగాల్ చేరుకున్నారు. ఈ క్రమంలో అనేక హెూటళ్లలో తలదాచుకున్నారు. సెల్‌ఫోన్లను తరచూ మార్చిన నిందితులు దాదాపు 35 సిమ్ కార్డులు వాడారు. కోల్‌కతాలోని ఎస్‌ప్లనేడ్ ప్రాంతంలోని కొన్నిరోజులు బసచేశారు. ఈ క్రమంలో ఓ నిందితుడి సెల్‌ఫోన్‌లో సమస్య తలెత్తింది. దాంతో అక్కడి చాంద్‌నీ చౌక్ మార్కెట్లోని ఓ దుకాణంలో రిపేర్‌కు ఇచ్చారు. ఫోన్‌లో మాత్రం సిమ్‌కార్డులు లేవు. మైక్రోఫోన్‌లో ఏదైనా సమస్య ఉందా అని తెలుసుకుందామనుకున్న దుకాణం యజమాని అతడి దగ్గరున్న ఓ సిమ్ కార్డును అందులో పెట్టి చూశాడు. అదే నిందితులను పట్టించేందుకు మార్గం చూపింది. ఆ సాయంత్రం నిందితుడు వచ్చి ఫోన్ అడిగినప్పటికీ ఇంకా రిపేర్ కాలేదని, మరుసటి రోజు రావాలని చెప్పడంతో వెనుదిరిగి పోయాడు. అప్పటికే నిందుతుల ఫోన్‌ను ట్రాక్ చేస్తున్న పోలీసులు. ఆ మొబైల్‌లో వేసిన సిమ్‌కార్డు సిగ్నల్స్‌తో అప్రమత్తమయ్యారు. ఫోన్ ఐఎంఈఐ నంబరు ఆధారంగా ఫోన్ ఆచూకీ కనుగొన్నారు. మొబైల్ షాప్‌నకు చేరుకున్న దర్యాప్తు అధికారులు యజమాని స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. అందులో ఒకరు పెట్టుకున్న క్యాప్ కూడా వారి ఆచూకీ గుర్తించేందుకు దోహదపడినట్లు తెలిసింది. చివరకు కోల్‌కతా శివారులోని దిఘా ప్రాంతంలోని ఓ హెూటల్‌లో ఉన్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు.

# దేశం పునాదుల... బలోపేతమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)



మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా సహా పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ మేనిఫెస్టోలో పేద, యువత, రైతులు, మహిళాపై దృష్టి పెట్టింది.

'మోదీ గ్యారెంటీ, 2047 నాటికి వికసిత భారత్ 'అనే థీమ్ తో బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. బీజేపీ మేనిఫెస్టో కోసం రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని 27 మంది సభ్యుల మేనిఫెస్టో కమిటీ 15 లక్షల మంది నుంచి సలహాలు, సూచనలు స్వీకరించింది. రానున్న రోజుల్లో ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగ గల దేశంగా భారత్ ను తీర్చిదిద్దేందుకు నరేంద్ర మోడీ సారథ్యంలో బీజేపీ అనుసరించే విధానాలను బీజేపీ తన మేనిఫెస్టోలో వివరించింది.

మేనిఫెస్టోలోని హామీలను 14 విభాగాలుగా విభజించారు. ఇతర దేశాలతో భారతదేశ సంబంధాలు, అంతర్గత, బాహ్య భద్రత, సుసంపన్నమైన భారతదేశం, జీవన సౌలభ్యం, వారసత్వ అభివృద్ధి, సుపరిపాలన, సుపరిపాలన, ఆరోగ్యకరమైన భారతదేశం, విద్య, క్రీడలు, అన్ని రంగాల అభివృద్ధి, ఆవిష్కరణలు, సాంకేతికత పర్యావరణం. మేనిఫెస్టో పై రాజ్‌నాథ్ మాట్లాడుతూ ప్రతి తీర్మానానికి మోదీ హామీ ఇచ్చారు. భారతదేశంలో దీనిని 24 క్యారెట్ల బంగారంగా పరిగణిస్తారు.

### ఆ 4 స్తంభాలపై భాజపా మేనిఫెస్టో మోదీ

కీలకమైన నాలుగు స్తంభాలపై భాజపా మేనిఫెస్టో 'సంకల్ప పత్ర'ను తయారు చేశామని ప్రధాని మోదీ అన్నారు. గరీబ్, యువశక్తి, అన్నదాత, నారీశక్తిని దృష్టిలో ఉంచుకొని దీన్ని రూపొందించారని చెప్పారు. దేశ యువత ఆకాంక్షలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. అంబేద్కర్ జయంతి రోజున మేనిఫెస్టోను విడుదల చేస్తుండడం సంతోషంగా ఉందన్నారు. చైత్ర నవరాత్రులు కొనసాగుతున్న సమయంలో ఆవిష్కరించడం ఆశీర్వాదంగా భావిస్తున్నామన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మోదీ, హెూంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సహా పార్టీ ప్రముఖులంతా ఆయనకు నివాళులర్పించారు. భాజపా మేనిఫెస్టో కోసం యావత్తు దేశం వేచిచూసిందని మోదీ అభివర్ణించారు. పదేళ్లలో తమ ప్రభుత్వం సాధించిన పురోగతే అందుకు కారణమన్నారు. రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని కమిటీ మేనిఫెస్టో కోసం చేసిన కృషిని అభినందించారు. దేశం నలుమూలల నుంచి సలహాలు, సూచనలు పంపిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి, ఉద్యోగ కల్పన, అంకురాలకు మద్దతు, వివిధ రంగాల్లో గ్లోబల్ సెంటర్ల ఏర్పాటుపై 'సంకల్ప పత్ర'లో దృష్టి సారించామన్నారు. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయట పడేశామన్నారు. వారందరూ మరింత ఉన్నత్థితికి చేరేందుకు మద్దతు కొన సాగిస్తామన్నారు. నడ్డా ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం పదేళ్లుగా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. వచ్చే ఐదేళ్లు కూడా దాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందు కెళ్తున్నామని చెప్పారు. అందరి సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమని తాము విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు.

అంబేద్కర్ జయంతి రోజు మేనిఫెస్టోను విడుదల చేయడం సంతోషంగా ఉందని నడ్డా అన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన జీవితాంతం పోరాడారని కొనియాడారు. ఆయన సూచించిన మార్గంలోనే తమ పార్టీ నడుస్తోందన్నారు. 2014లో అధికారంలోకి రాగానే భాజపా సర్కార్ పేదల కోసమే పనిచేస్తుందని మోదీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. వచ్చే ఐదేళ్లు ఎలా పనిచేస్తామో తమ మేనిఫెస్టో చెబుతుందన్నారు.

### మోదీ గ్యారంటీ 24 క్యారెట్ల బంగారం

మోదీ హామీలను ప్రజలు 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంగా భావిస్తున్నారని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. అధికరణ 370 రద్దు, రామమందిర నిర్మాణం సహా పదేళ్లలో అనేక అభివృద్ధి పథకాలు చేపట్టామన్నారు. రాజ్‌నాథ్ నేతృత్వంలోని కమిటీయే మేనిఫెస్టోను రూపొందించిన విషయం తెలిసిందే. మొత్తం 15 లక్షల సూచనలు అందాయని ఆయన వెల్లడించారు.




### చాలా పవిత్రమైన రోజు, ప్రధాని మోదీ

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ ఈరోజు చాలా పవిత్రమైన రోజు. ఈ తరుణంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో నూతన సంవత్సరానికి ఉత్సాహం నెలకొంది. బెంగాల్‌లో వైశాఖం, అస్సాంలో బిహు, ఒడిశాలో పానా సంక్రాంతి, కేరళలో బిషు, అలాగే నేడు బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కావడం విశేషమని అన్నారు. తాను బీజేపీ అభివృద్ధి చెందిన భారత్ మేనిఫెస్టోను దేశం ముందు ప్రదర్శిస్తున్నాననీ, తాను ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానని అన్నారు. బీజేపీ మేనిఫెస్టో కోసం యావత్ దేశం ఎదురుచూస్తోంది. గత పదేళ్లలో బీజేపీ తన మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని హామీగా అమలు చేయడమే ఇందుకు కారణం.

### మూడు కోట్ల ఇళ్లు నిర్మాణం

పేదల కోసం బీజేపీ ప్రభుత్వం 4 కోట్ల పక్కా ఇళ్లు నిర్మించిందని ప్రధాని మోదీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందుతున్న అదనపు సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ కుటుంబాలను ఆదుకుంటూ మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ప్రతి ఇంటికి తక్కువ ధరకే సిలిండర్లు పంపిణీ చేశామనీ, ప్రతి ఇంటికి చౌకైన పైపులతో కూడిన వంట గ్యాస్‌ను అందించేందుకు వేగంగా కృషి చేస్తామన్నారు. మహిళల నేతృత్వంలోని అభివృద్ధిలో భారతదేశం నేడు ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తోంది. గత 10 సంవత్సరాలు మహిళల గౌరవం, మహిళలకు కొత్త అవకాశాలకోసం కృషి చేస్తామని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాలలో మహిళా శక్తి కొత్త భాగస్వామ్యం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

70 ఏళ్లు పైబడిన ప్రతి వృద్ధులను కూడా ఆయుష్మాన్ పథకం పరిధిలోకి తీసుకురావాలని బీజేపీ నిర్ణయించిందని ప్రధాని మోదీ అన్నారు. పేద, మధ్యతరగతి లేదా ఎగువ మధ్యతరగతి అనే తేడా లేకుండా 70 ఏళ్లు పైబడిన ప్రతి వృద్ధుడికి 5 లక్షల రూపాయల వరకు ఉచిత చికిత్స సౌకర్యం లభిస్తుందని తెలిపారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ స్ఫూర్తి ఇదేనని, బీజేపీ మేనిఫెస్టోకు ఇదే ఆత్మ అని అభివర్ణించారు. ట్రాన్స్‌జెండర్లను కూడా ఆయుష్మాన్ భారత్ కిందకు తీసుకురావాలని బీజేపీ నిర్ణయించిందని తెలిపారు.

### ముద్రా యోజన కింద రూ. 20 లక్షల రుణం

భాజపా ఎన్నికల మేనిఫెస్టో 'సంకల్ప్ పత్ర' విడుదల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ గత సంవత్సరాల్లో కోట్లాది మందిని పారిశ్రామిక వేత్తలుగా మార్చే పనిలో ముద్ర యోజన పని చేసిందని, ఈ విజయాన్ని దృష్టిలో ఉంచుకుని బీజేపీ మరో పని తీసుకుంది. ఇప్పటి వరకు ముద్రా యోజన కింద రుణ పరిమితిని రూ. 20 లక్షలకు పెంచాలని బీజేపీ భావిస్తోందని తెలిపారు.

### ఐదేళ్లపాటు ఉచిత రేషన్ పథకం

'బీజేపీ తీర్మానం లేఖ కోసం దేశం మొత్తం ఎదురు చూస్తోంది. 10 ఏళ్లలో బీజేపీ తన మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని హామీగా అమలు చేసిందని తెలిపారు. యువ శక్తి, మహిళా శక్తి, పేదలు , రైతులు అభ్యున్నతి కోసం కృషి చేస్తామని హామీచ్చారు. వచ్చే ఐదేళ్లపాటు ఉచిత రేషన్ పథకం కొనసాగుతుందని మోదీ హామీ ఇచ్చారు. పేదల ఆహారం పౌష్టికాహారంగా, సంతృప్తికరంగా, అందుబాటు ధరలో ఉండేలా చూస్తామని తెలిపారు.

### జ్ఞాన్ ఫార్ములాపై దృష్టి

ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనికత మేరకు 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో భాజపా మేనిఫెస్టోలో ప్రస్తావనకు వస్తుందని చెబుతున్నారు. ప్రధాని మోదీ విజన్ ప్రకారం జ్ఞాన్ ఫార్ములా కింద పేదలు యువత, రైతులు మహిళల అభ్యున్నతి కోసం ఈ తీర్మాన లేఖలో ప్రత్యేక దృష్టి సారించారు.

జూన్ 4న ఫలితాలు వెలువడిన వెంటనే బీజేపీ 'సంకల్ప్ పత్ర' పనులు ప్రారంభమవుతాయని ప్రధాని మోదీ తెలిపారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దేశ ప్రజల ఆశయం మోదీ ధ్యేయం. చంద్రయాన్ విజయాన్ని చూశాం. ఇప్పుడు మనం గగన్‌యాన్ మహిమను అనుభవిస్తాం. జీ 20లో భారతదేశం ప్రపంచాన్ని స్వాగతించడాన్ని మేము ఇప్పుడే చూశామని అన్నారు.

### 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'

దేశ ప్రయోజనాల దృష్ట్యా 'పెద్ద' 'కఠిన' నిర్ణయాలను తీసుకోవడానికి భాజపా వెనుకాడదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తమకు పార్టీ కంటే దేశమే ముఖ్యమని, ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనే ఆలోచనను సాకారం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. బీజేపీ కూడా దేశ ప్రయోజనాల దృష్ట్యా యూనిఫాం సివిల్ కోడ (యూసీసీ)ని కూడా అంతే ముఖ్యమైనదిగా పరిగణిస్తోందని అన్నారు.

### అవినీతిపరులపై కఠిన చర్యలు

పేదలు తమ హక్కులు పొందుతున్నారని, పేదలను దోచుకున్న వారు జైలుకు వెళ్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. అవినీతిపరులపై ఇలాంటి కఠిన చర్యలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయన్నది మోదీ హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాలకు పట్టణీకరణ సవాల్‌గా ఉందన్నారు. కానీ పట్టణీకరణ భారతీయ జనతా పార్టీకి ఒక అవకాశమనీ, అవి దేశ అభివృద్ధి కేంద్రాలుగా అవతరిస్తాయని తెలిపారు.

### బుల్లెట్ రైలు కారిడార్

దేశంలోని నలుమూలలకు వందేభారత్ రైళ్లను కూడా బీజేపీ విస్తరిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. దేశంలో వందే భారత్ స్లీపర్, వందే భారత్ చైర్‌కార్, వందే భారత్ మెట్రో అనే మూడు మోడల్‌లు అమలు చేస్తామని, నేడు అహ్మదాబాద్ - ముంబై బుల్లెట్ రైలు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయని తెలిపారు. అదే విధంగా ఉత్తర భారతదేశంలో ఒక బుల్లెట్ రైలు, దక్షిణ భారతదేశంలో ఒక బుల్లెట్ రైలు, తూర్పు భారతదేశంలో ఒక బుల్లెట్ రైలు నడుస్తుందనని, దీనికి సంబంధించిన సర్వే పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు.

### డిజిటల్, భౌతిక మౌలిక సదుపాయాల కల్పన

సామాజిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, భౌతిక మౌలిక సదుపాయాలు అనే మూడు రకాల మౌలిక సదుపాయాలతో 21వ శతాబ్దపు భారతదేశ పునాదిని బిజెపి బలోపేతం చేయబోతోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. సామాజిక మౌలిక సదుపాయాల కోసం తాము కొత్త విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, వైద్య కళాశాలలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. భౌతిక మౌలిక సదుపాయాల కోసం దేశవ్యాప్తంగా హైవేలు, రైల్వేలు, ఎయిర్‌వేలు, నీటి మార్గాలను ఆధునీకరిస్తున్నామని హామీ ఇచ్చారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం తాము 5జీని విస్తరిస్తున్నామనీ, త్వరలో 6 జీ ని కూడా అందుబాటులోకి తీసుకవస్తామని తెలిపారు.

## ముందస్తు ప్రణాళికతోనే జగన్ పై దాడి : సజ్జల

(మొదటిపేజీ తరువాయి)

కన్ను పోయేది. ఈ ఘటనలో వెల్లంపల్లి శ్రీనివాస్ కూడా తీవ్రంగా గాయపడ్డారన్నారు.

### ఇది ఆకతాయిల చేసిన పని కాదు.. పక్కా ప్లాన్

"ఎయిర్‌గన్ లాంటి దానితో దాడి చేసినట్లు అనుమానంగా ఉంది. చేతితో విసిరి ఉంటే ఇంత బలంగా తగలదు. ఇది ఆకతాయిల చేసిన పని కాదు.. పక్కా ప్లాన్‌తో చేశారు ప్రధానితో సహా రాజకీయాలకు అతీతంగా ముక్త కంఠంతో ఖండించారు. ఘటనపై విచారణ జరపాలని ఎవరైనా చెబుతారు. ఎల్లో మీడియా భద్రతా వైఫల్యం అంటూ మాట్లాడుతోంది. టీడీపీ నేతలు దీనిని నటన అంటూ మూర్ఖంగా మాట్లాడారు. కడుపునకు అన్నం తినేవారు ఎవరైనా ఇలా మాట్లాడరు. అంటూ సజ్జల మండిపడ్డారు.

### ఓటమి ఖాయమైపోవడంతోనే చంద్రబాబు కుట్రలు

"ఇది సాధారణంగా జరిగిన ఘటన కాదు. పక్కా ప్లాన్ మర్డర్ అటెంప్ట్. దెబ్బ స్పష్టంగా



కనిపిస్తున్నా కూడా ఇలా మాట్లాడతారా ప్రతీ చోట చంద్రబాబు రెచ్చగొడుతూ మాట్లాడుతున్నారు. ఓటమి ఖాయమైపోవడంతోనే చంద్రబాబు కుట్రలు చేస్తున్నారు. దేవుడు, ప్రజలు ఆశీస్సులతో జగన్ క్షేమంగా ఉన్నారు. వైద్యుల సలహా మేరకు ఇవాళ విరామం తీసుకున్నారు. నటన చంద్రబాబుకు అలవాటు. నటించాల్సిన అవసరం జగన్‌కు లేదు. సింపతీతో ఓట్లు తెచ్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంయమనం పాటించాయి" అని సజ్జల పేర్కొన్నారు.

### చంద్రబాబు రెచ్చగొడుతున్నాడు..

"సీఎం జగన్ బస్సు యాత్ర వల్ల టీడీపీకి నష్టం జరిగింది. చంద్రబాబు కూడా అందుకే రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నాడు. కొట్టండి అంటూ కార్యకర్తలను చంద్రబాబు రెచ్చగొడుతున్నాడు. అధికారం రాదన్న అసహనంతో ఇలా రెచ్చగొడుతున్నాడు. సీఎం జగన్ బస్ యాత్ర సూపర్ సక్సెస్ అవ్వడంతో ఈ దాడి చేశారు. చంద్రబాబు రాజకీయ సిద్ధాంతంలోనే ద్వేషం, రెచ్చగొట్టడం, అలజడి సృష్టించడం ఉన్నాయి. చంద్రబాబు అలిపిరి ఘటన తర్వాత సానుభూతి కోసం ఎలా నటించాడో తెలుసు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు చేతికి కట్టుతో వెళ్లి పాల్గొన్నాడు. కానీ చంద్రబాబు డ్రామాలకు ప్రజలు బుద్ధి చెప్పారు. చంద్రబాబు అల్లర్లు ఎలా సృష్టిస్తాడో దగ్గుపాటి వెంకటేశ్వర రావు ఒక పుస్తకంలో రాశాడు. సీఎం జగన్ ప్రజలను నమ్ముకుని ఉన్న నాయకుడు. ప్రజలతో ఇలానే మమేకం అవుతూ ముందుకు సాగుతారు అని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు.

## పవన్ పైకి... దూసుకొచ్చిన రాయి

(మొదటిపేజీ తరువాయి)



యాత్రలో పవన్ పాల్గొంటున్నారు. అయితే ఈ సమయంలోనే ఆయనపై రాయి విసిరారు. ఆదివారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. అయితే ఈ ఘటనలో పవన్కు ఎలాంటి గాయాలు కాకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దుండగుడు విసిరిన రాయి పవన్ కళ్యాణ్‌కు దూరంగా వెళ్లిపడింది. దీంతో జనసేనానికి ఎలాంటి గాయం కాలేదు.

మరోవైపు రాయి విసిరిన ఆగంతకుణ్ని జనసైనికులు, పవన్ కళ్యాణ్ మద్దతుదారులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. అయితే వారాహి యాత్రలో జరిగిన ఘటన పవన్ కళ్యాణ్ అభిమానులను కలవరపెట్టింది. రాయి విసిరిన వ్యక్తి ఎవరు.. ఏ ఉద్దేశంతో అతను రాయి విసిరాడనే దానిపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అయితే రాయి కనుక తగిలి ఉంటే పవన్ కళ్యాణ్ గాయపడేవారని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. జనసేనానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇలాంటి సమయంలోనే పవన్ కళ్యాణ్ మీద కూడా రాయి విసరడం ఆందోళన కలిగిస్తోంది. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ నేతలు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేస్తుంటారు. ఈ నేపథ్యంలో వచ్చే రోజుల్లో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## అబద్ధాలతో నిండిన బిజెపి మేనిఫెస్టో

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు (ఒకే దేశం, ఒకే ఎన్నికలు) నిర్వహిస్తామని హామీ ఇచ్చిందని చెప్పారు. మరోవైపు ఈ మ్యానిఫెస్టోపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ, బీజేపీ మేనిఫెస్టోలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఎక్కడ కనిపించడం లేదన్నారు. ప్రజల జీవితాలకు సంబంధించిన అతి ముఖ్యమైన అంశాలను చర్చించడానికి కూడా బీజేపీ ఇష్టపడదంటూ.. ఇండియా కూటమి ప్రణాళిక చాలా స్పష్టంగా ఉందని. అందులో 30 లక్షల పోస్టులకు రిక్రూట్‌మెంట్, చదువుకున్న ప్రతి యువకుడికి లక్ష రూపాయల పర్మినెంట్ ఉద్యోగం అని ఆయన ట్వీట్ పూర్వకంగా తెలిపారు. ఈసారి యువత ప్రధాని మోదీ ట్రాప్‌లో పడబోదని, ఆయన ఇప్పుడు కాంగ్రెస్ చేతులను బలోపేతం చేసి దేశంలో ఉపాధి విప్లవాన్ని తీసుకొస్తారని అన్నారు.

ఇక అలాగే కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సోషల్ మీడియా పూర్వాంకగా తాను బీజేపీ మేనిఫెస్టో ఒక బూటకం అని, వారి నిజమైన మేనిఫెస్టో 'సంవిధాన్ బద్లో పాత్ర' (రాజ్యాంగాన్ని మార్చే మేనిఫెస్టో) అని ఆరోపించారు. "దేశం, సమాజం, ప్రజాస్వామ్యంపై బీజేపీ ఈ కుట్రలన్నీ అట్టడుగు నుంచి ప్రారంభిస్తుందని గుర్తుంచుకోండి. ముందుగా అగ్రనేతలు ప్రజల ముందు రాజ్యాంగంపై ప్రమాణం చేస్తారని, కానీ రాత్రికి రాత్రే రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు కూడా స్క్రిప్ట్ రాస్తారంటూ పేర్కొంది. ఆపై పూర్తి అధికారం దక్కిన తర్వాత రాజ్యాంగంపై దాడికి దిగుతారని ప్రియాంక గాంధీ ఆరోపించారు.


## నిరుద్యోగం.. అధిక ధరలను పట్టించుకోని మోడీ

(మొదటిపేజీ తరువాయి)



ప్రయోజనం కలుగుతుందని ప్రియాంక ప్రశ్నించారు. సంపూర్ణ అధికారం దక్కడంతో ప్రధాని మోదీ ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని ప్రియాంక ఆరోపించారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చడంలో మోదీ ఆరి తేరారని విమర్శించారు. ప్రజలతో మోదీకి సంబంధాలు తెగి పోయాయని విమర్శించారు. రాజస్థాన్ ప్రజలు విజ్ఞతతో ఓటేయ్యాలన్నారు . దేశసంపద కొద్దిమంది బడా వ్యాపారవేతల చేతుల్లోనే మోదీ పెట్టారని విమర్శించారు. బీజేపీ పాలనలో యువత , మహిళలు చాలా కష్టాలు పడుతున్నారని మండిపడ్డారు ప్రియాంక. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చే ప్రభుత్వం కేంద్రంలో అధికారం లోకి రావాలన్నారు .

లేని శూరత్వాన్ని మోదీ ప్రదర్శిస్తారు. కొన్నిసార్లు కబీర్‌దాస్‌ను గోరఖ్‌నాథ్‌తో కలిపేస్తారు. కొన్నిసార్లు బురద నుంచి గ్యాస్‌ను తీస్తారు. కొన్నిసార్లు మేఘాల్లో మిస్సైళ్లను వదులుతారు. లేదంటే శాఖాహారం మాంసాహారం గురించి మాట్లాడుతారు. కళ్లముందే నిరుద్యోగం, అధిక ధరల లాంటి భూతం కన్పిస్తుంటే మోదీ వాటిని పట్టించుకోవడం లేదన్నారు ప్రియాంక.



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం ఉప్పల్ రింగు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గజ్జల సత్యరాజ్ గౌడ్, పూడూరి జితేందర్ రెడ్డి, బజార్ అర్జున్ గౌడ్, గౌరిగి ఐలేష్, నాగుల సురేష్, చిలుకూరి శ్రీకాంత్, గుండె రాజు, రాజు లింగయత్, సాతెల్లి మల్లేష్ పాల్గొన్నారు.

*-ఉప్పల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

## అణగారిన వర్గాల ఆశా జ్యోతి అంబేద్కర్



**నాచారం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ ఉత్సవ కమిటీ రాఘవేంద్ర నగర్ నాచారంలో డా. బాబాసాహెబ్ విగ్రహనికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహానీయుడు అంబేద్కర్ అని ఎమ్మెల్యే కొనియాడారు. భారత రత్న,భారత రాజ్యాంగ శిల్పి, విద్యావేత్త, రాజ్యాంగ రూపకర్త, మొట్ట మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన మహా నేత, అణగారిన వర్గాల ఆశా జ్యోతి అన్నారు. డా.అంబేద్కర్ జయంతి సందర్భంగా నాచారం డివిజన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంజన రాంబాబు, దేవులపల్లి యాదగిరి, అశోక్, చారి, మురళి, ఎల్లా సంతోష్ కుమార్, షఫీ, ప్రసాద్, ఉపేందర్, పూజిత్, శ్రావణ్ ,వేణు, ఉస్మాన్,అశు కాలనీవాసులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్ర పటానికి కిళారి నివాళులు




**ఎటపాక, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని నెల్లి పాక గ్రామంలో నందమూరి సేవ సమితి అధ్వర్యంలో డాక్టర్ బి.అర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి కిళారి వెంకటేశ్వర రావు నలజల శ్రీకాంత్ పూల దండలు వేసి కేక్ కట్ చేసి స్విట్లు పంచిపెట్టారు.అనంతరం నందమూరి సేవ సమితి ఆద్వర్యంలో కి. శే.ముప్పల వెంకయ్య జ్ఞాపకార్థం వారికుమారుడు ముప్పాళ్ళ శ్రీధర్ సహకారంతో స్థానికులు ముప్పాళ్ళ వీర వెంకయ్య ఆదివారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా నెల్లి పాక సెంటర్ లో ముప్పాల శ్రీధర్ సహకారంతో నలజల శంకర్ రావు ఆద్వర్యంలో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎండల తీవ్రత రోజురోజుకు పెరిగిపోతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని తనవంతుగా బాటసారులకు వాహనదారులకు దాహం తీర్చడం కోసం ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషం అయిన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో నల జాల వెంకటేశ్వర రావు ముప్పాళ్ళ వీర వెంకయ్య చంద్ర శ్రీను గొర్రుముచ్చు రాము చింత గంగరాజు ఏలూరి వెంకన్న ఇంటి శ్రీధర్ యర్రా ఉమా ఉమ్మమహేశ్వర రావు గొండేల నరేష్ గుప్త దుద్దుకూరి నాగు శేఖర చారి నూకల దివ్య చింత నరసింహారావు చింత చంటి రాయల ఈశ్వర రావు కనుకు నర్సయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో అంబేద్కర్ జయంతి



**అడ్డగూడూరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** అంబేద్కర్ జయంతి సందర్బంగా అడ్డగూడూరు మండల కేంద్రంలోని మానాయికుంట గ్రామానికి చెందిన యువసేన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మానాయికుంట గ్రామం నుండి భారీగా అడ్డగూడూరు మండల కేంద్రానికి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్‌విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు, విద్యావంతులు, ఉప్పుల యాదయ్య, ఉప్పుల నరసయ్య, ఉప్పుల సుందరయ్య ఉప్పుల జానీ, వేమాల సుధాకర్, వేమాల మహేష్, ఉప్పుల సైదులు ఉప్పుల నాగేష్, బాలిక ప్రదీప్, ఉప్పుల బాలు, ఉప్పుల క్రాంతి కుమార్ ఉప్పల శ్రీకాంత్, ఉప్పుల శాంతి కుమార్, చంద మహేష్, ఉప్పుల క్రాంతికుమార్ ఉప్పల వంశీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలాపూర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**బాలాపూర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారతరత్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహనీయులచౌరస్తాలోబహుజన ఐక్య వేదిక అధ్వర్యంలో దాసరి బాబు అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణ రెడ్డి, కార్పొరేటర్‌లు మేయర్ దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ విక్రమ్ బహుజన ఐక్య వేదిక సభ్యులు రాజలింగం, జంగయ్య గౌడ్,తిమ్మన, బిరుదు చందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అరవింద్, రాకేష్ సంపత్, ప్రభాకర్ దయాకర్, సుధాకర్ డివైఎఫ్ఐ బాస్కర్ దినేష్, బార్గవ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు సీపీఐ నివాళులు

### జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా

**కొత్తగూడెం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. డా. అంబేద్కర్ 138 జయంతి సందర్భంగా ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్, పోస్టాఫీస్ సెంటర్, బాబూక్యాంపు ఏరియాల్లోని అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ అవమానాలు పొందిన చోటే సత్కారాలు పొంది ప్రపంచానికి స్ఫూర్తిదాతగా, మహోన్నత నేతగా ఎగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరి స్ఫూర్తి అని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగానే ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని, ఆ రాజ్యాంగం ద్వారా లభించిన రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. నాటి సాంఘిక దురాఘతాలకు ఎదురొడ్డి దేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ఎంతో కృషి చేశాడని కొనియాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు



సాధించి పెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, వీరి కుయుక్తులను తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అందుకు త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలను ఆయుదంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, వాసిరెడ్డి మురళి, భూక్య శ్రీనివాస్, జక్కుల రాములు, కె.రత్నకుమారి, ప్రజాసంఘాల నాయకులు నిర్మల, భాగ్యలక్ష్మి, మేదిని లక్ష్మి, నాగరాజు, తాళ్ళ వెంకటేశ్వర్రావు, సత్యనారాయణ,గడ్డం సతీష్, బాజోజు రవి, దాట్ల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**మధిర, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడిన మహానీయుడు అంబేద్కర్ అని దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో



రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.దేశ పురోగమనానికి పునాదులు వేసి దేశానికి ఆయన సేవలు అందించారని అంబేద్కర్ సేవలు శిరస్మరణీయమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవం పోసిందని ఆయన స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలు,వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు.దళితుల అభ్యున్నతిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు.ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధికి,వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్,మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ జాకీర్ హుస్సేన్,మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు,కర్నాటి రామారావు,నిడమనూరి వంశీకృష్ణ, పాటిబండ్ల సత్యంబాబు,దుంప వెంకటేశ్వర రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# మనువాదాన్ని ఓడించిన మహనీయుడు అంబేద్కర్

### డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

**వరంగల్/హసన్‌పర్తి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన మనువాదాన్ని ఓడించి ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకొవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. గ్రామంలో పార్టీల కతీతంగా జయంతి కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమ కార్యక్రమాన్ని అంబేద్కర్



విగ్రహ సెంటర్ లో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులైన పూలే,అంబేద్కర్, జగ్ జీవన్ రామ్ జయంతుల మహోత్సవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చెపట్టామని చుంచు రాజేందర్ తెలిపారు. విద్య,ఉద్యోగం, ఆస్తులు,సంపదలను రాజకీయ అధికారాన్ని అణగారిన వర్గాలకు మనువాదం దూరం చేసిందన్నారు.మానవ హక్కులను అందించిన రాజ్యాంగాన్ని 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని పదే పదే ప్రకటిస్తున్న కేంద్ర మంత్రుల కుట్రలను అర్థం చేసుకొని రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకొవాలన్నారు. గత పదేళ్లుగా మోడి ఇచ్చిన ఏ హామీని నేరవెర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సందెల రవిందర్,కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కస్తూరి రవి, 65 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయ్యల రాంరెడ్డి,నాయకులు చుంచు సదానందం, నందిపాక మొగిలి, సందెల రాజు,మోహన్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అశాజ్యోతి అంబేద్కర్



### కౌన్సిలర్ జాకట దేవరాజ్

**మేడ్చల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** నవభారత నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలోని అణగారిన వర్గాలకు అశాజ్యోతిగా నిలిచారని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో మనకు రావాల్సిన హక్కుల సాధన కోసం పోరాడి రాజ్యంగా ఫలాలను అందరికి అందేలా చూడటమే మనము అయనకిచ్చే ఘన నివాళి అని మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ జాకట దేవరాజ్ అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి గ్రామంలో మేడ్చల్ పట్టణంలో జరిగిన జయంతి ఉత్సవాలలో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ జాకట దేవరాజ్ మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న ఫలాలు అన్ని కూడా ఆయన రాసిన రాజ్యంగం అందించిన ఫలాలేనని అన్నారు. ఆకలి,అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం ఆయన అహెూ రాత్రులు పోరాడి మన కోసం హక్కులను సాధించి పెట్టారని అన్నారు.ఆయన ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్ళడమే మనం ఆయనకిచ్చే అసలైన నివాళి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చీర్ల రమేష్ కురుమ,కౌన్సిలర్స్ పెంజర్ల స్వామి యాదవ్,చాపరాజు,వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా,నారెడ్డి రవీందర్ రెడ్డి,పాలకుర్తి రాఘవేందర్ గౌడ్,సాటే నరేందర్ వంజరి,అత్వెల్లి గ్రామ మాజీ సర్పంచ్ యాదగిరి,నారెడ్డి కొండల్ రెడ్డి,మండల సంజీవ,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు జాకట ప్రేమ్ కుమార్,యాడారం సుదర్శన్,యాడారం యాదగిరి,ఎర్రోళ్ల ప్రవీణ్ కుమార్,రాఘవేంద్ర నగర్ కాలనీ రవితేజ,బ్రహ్మ,షేక్ మాజిద్,నీరుడి ప్రవీణ్,నీరుడి శ్రీను, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలాపూర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**బాలాపూర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామంలో ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గుండె నాగార్జున బాబు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు గడ్డం వెంకటేష్, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నవారు శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి పన్నాల భార్గవ రెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ రావుల మల్లేష్, బీజేవైఎం ఉపాధ్యక్షులు క్యారగారి అరవింద్, సీనియర్ నాయకులు క్యారగారి సంజీవ్, గుండె గణేష్ బాబు, గడ్డం భాను తేజ, కమల్ల కుమార్, పెద్దింటి సుధాకర్, గడ్డం మధుతేజ,బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాలయ నిర్మాణానికి ఐదు లక్షల విరాళం



**చిలుకానగర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ శివాలయం పునర్నిర్మాణంలో భాగంగా శివాలయం కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ తన వంతు సహాయంగా ఆదివారం శివాలయంలో 5 లక్షల 11 వేల రూపాయలు శివాలయం కమిటీ ప్రధాన కార్యదర్శి అమృత రావుకు అందజేశారు. ఈ సందర్భంగా దాసరి కృష్ణ మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించి దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. అందరి గ్రామ పెద్దల సహాయ సహకారాలతో శివాలయం పునర్నిర్మాణ పనులు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులు బూరుగుల రమేష్ గౌడ్ సిద్దిరాజు, వై.సుబ్బారావు సంఘీ స్వామి యాదవ్ పాల్వంచ విట్టల్, బూర్గుల వేణుగోపాల్ రవీందర్ రెడ్డి, దాసరి నరసింహ, దాసరి సాయి, ఆనంద్, ఆలయ ప్రధాన అర్చకులు సాయికుమార్ తో పాటు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్: పొంగులేటి



**కల్లూరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండలం అంబేద్కర్ నగర్ లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణామన్నారు.ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కల్లూరు పట్టణ కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, మట్టా దయానంద్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇనగాలి గ్రామంలో అంబేద్కర్ జయంతి



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని ఇనగాలి గ్రామ పెద్దలు రామాల జయరాజు, కిరణ్ కుమార్ కొనియాడారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఇనగాలి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాల, రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాల అబ్బురామ్, విజయ్ కుమార్, నాగరాజు, కేశవులు, పృథ్వి, రాజశేఖర్, మొండ్రు రాంబాబు, రాజేంద్ర,రాజు పనిథి కుమార్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ లో సునీత రెడ్డి ప్రచారం



**ఉప్పల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేస్తుంది. ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా సాగుతుంది. ఉప్పల్ భాగాయత్ లో మార్నింగ్ వాక్ లో భాగంగా ఆదివారం అభ్యర్థి పట్నం సునీత రెడ్డి తో కలిసి పరమేశ్వర్ రెడ్డి ప్రచారం చేశారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మల్కాజిగిరి పార్లమెంటు నుంచి సునీత రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి మన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. ఇప్పుడు సునీత రెడ్డిని కూడా ఇదే తరహాలో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో ఉప్పల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుర్వి మురళి గౌడ్, తవీడబోయిన గిరిబాబు శ్రవణ్ రెడ్డి,ఆకారపు అరుణ్,రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్,లింగంపల్లి రామకృష,వెంకటేశ్వర్ రెడ్డి,వల్లపు శ్రీకాంత్ యాదవ్,పేట మురళి ముదిరాజ్,గరిక సుధాకర్, ధర్మ నాయక్,కరిప శంకర్,ఉపేందర్ రెడ్డి, సల్మాన్ బాబు,భాస్కర్ గంగపుత్ర,రాజు అన్న,పవన్, అనిల్, సందీప్,రామ్ నాయక్ భాస్కర్,సత్తి అన్న,సతీష్ గౌడ్,విసు, సతీష్,పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం: మాధవీ లత



**సైదాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** సైదాబాద్ హరిచంద్ర బస్తీలో ఆదివారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో బిజెపి హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాధవీలత పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కొత్త కాపు అరుణ, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జీ, ఎస్, సురేందర్ రెడ్డి. రవీందర్ రెడ్డి. సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు జై భీమ్ సేన నివాళులు



**వలిగొండ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామంలో జై భీమ్ సేన ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి దుప్పల్లి బొక్కోని గూడెంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేన నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా హక్కులను ప్రసాదించారని అన్నారు .అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగిశెట్టి రాములు సుందర్ రావు, సలిగంజి వీరస్వామి సంఘిశెట్టి నరసయ్య రావుల ధర్మయ్య వల్లమల్ల రత్నయ్య ,నీలం నరేందర్, కట్ట సురేష్, నీలం సుమన్, వల్లమల్ల మత్స్యగిరి, సంగిశెట్టి మనోహర్, నీలం నరేష్ వల్ల మల్ల రమేష్ సంగిశెట్టి ప్రభాకర్ నీలం మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయ సాధనకు కృషి

### మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మహనీయుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని, వారు కన్న కలలను సాకారం చేసే దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, నాయకులు భూపేష్ గౌడ్, తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా, నాగరాజు, మేకల యాదగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నాయకులు నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ లో అంబేద్కర్ జయంతి

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ లోని జీడిమెట్ల విలేజ్ దూలపల్లి ప్రధాన రహదారిలో దూలపల్లి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కొంపల్లిలో ఆదివారం నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అంటరానితనం కుల నిర్మూలన సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. దూలపల్లి గ్రామంలో.. దూలపల్లి అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్ కౌన్సిలర్లు చింతల దేవేందర్ డబ్బు కిరణ్ సీనియర్ నాయకులు బూర్గుబావి హనుమంతరావు నరహరి పాక్స్ డైరెక్టర్ సత్యనారాయణ కో-ఆప్షన్ సభ్యులు వెంకటేష్ నాయకులు బర్మా




ప్రవీణ్ మల్లేష్ రాజు లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కొంపల్లిలో.. కొంపల్లి లో నిర్వహించిన అంబేద్కర్ వేడుకల్లో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్ సీనియర్ నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్ భూ లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు జిల్లా ఎస్పీ నివాళులు

**నారాయణపేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేడ్కర్ , ఒక ప్రముఖ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని స్వాతంత్ర్య భారతదేశపు మొట్ట మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని




సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆర్ఐ నర్సింహ ఎస్ఐ శివశంకర్ స్పెషల్ పార్టీ పోలీసులు, ఆర్మడ్ రిజర్వు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# మహిళలు ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవాలి

### కార్పొరేటర్ లంకల నిఖిల సంగారెడ్డి

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మహిళలు తమకు ఆసక్తి ఉన్న రంగాలలో శిక్షణ పొంది ఆర్థికంగా ఎదగాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ లంకల నిఖిల సంగారెడ్డి సూచించారు. ఆదివారం లంకల నిఖిల సంగారెడ్డి ఆధ్వర్యంలో కిస్మత్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిక్షణా శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేందుకు తమ పేరు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు తన వంతు ప్రోత్సాహంగా ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుట్టు శిక్షణకు కావలసిన సామాగ్రినంత ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు.కుట్టు శిక్షణలో ప్రతిబ చూపిన మహిళలను గుర్తించి తానే స్వయంగా కుట్టు మిషన్లను అందజేయనున్నట్టు వెల్లడించారు. మహిళలు తమకు ఆసక్తి ఉన్న రంగాలలో రాణించేందుకు తన శాయ శక్తుల కృషి చేస్తానని



వెల్లడించారు. ఈ శిక్షణా శిఖరం రెండు నెలల పాటు కొనసాగనున్నట్టు తెలిపారు.ఉదయం సాయంత్రం రెండు బ్యాచ్ లలో ఈ శిక్షణ సాగుతుందని వెల్లడించారు.ఆసక్తి గలవారు 9908212373, 9393553611, 7670957774 లలో సంప్రదించి తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు.

# రాజ్యాంగ పితామహుడు డా.అంబేద్కర్



### తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ పితామహుడు డా.అంబేద్కర్ అని ఆయన లిక్కించిన రాజ్యాంగం వల్లనే మనం అనేక ఫలాలు అనుభవిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. రాజేంద్రనగర్ చౌరస్తాలోని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్,బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి,ఎంపీ రంజిత్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు స్వామి గౌడ్,స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్,చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అమరేందర్,మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, కుల సంఘాల సభ్యులు ఆల్ పార్టీ నేతలు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములవాలన్నారు.ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు.

# 15వ డివిజన్ లో చలివేంద్రాల ఏర్పాటు




**బోడుప్పల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** బిఎంసి పరిధిలోని 15వ డివిజన్ లో సిగురు రేణుక ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం మండు వేసవిలో 15వ డివిజన్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిగురం రేణుక రవికుమార్ మాట్లాడుతూ 2016 సంవత్సరం నుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం తమ సొంత నిధులతో ఎండాకాలంలో బాటసారుల వాహనదారుల దాహార్తిని తీర్చటం కోసం సూరజ్ నగర్ కమాన్, బొల్లిగూడెం చౌరస్తా, వెంకటరెడ్డి నగర్ చౌరస్తా తదితర ప్రాంతాలలో ప్రజలందరి సహకారముతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఎండాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రేణుక రవికుమార్, సూరజ్ నగర్ గౌరవ అధ్యక్షులు శంకర్, అంజయ్య, నాగరాజు, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఆరోగ్య మేరీ, నాయకులు పాపాజీ, హరినాథ్ గౌడ్, తల్క శత్రజ్ఞ, గణేష్ గౌడ్, వి ఎస్ ఎన్ చారి, వెంకట్ నర్సు, బాబు రాజ్, నాగేశ్వరరావు, ఎం.రవీందర్, సుధీర్, ఆర్.రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, దయాకర్ రెడ్డి, మహేష్, రాజేంద్రప్రసాద్, విదుర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి డిఈఈ బి. చిరంజీవులు పూల మాలలు వేసి జై భీమ్ అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే భారత రాజ్యాంగం లిఖిత రాజ్యాంగం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఈఈ బి.చిరంజీవులు, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

*–దమ్మాయిగూడ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

## సింగరేణి కాలనీలో అంబేద్కర్ జయంతి

సైదాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్): సైదాబాద్ సింగరేణి కాలనీలో ఆదివారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎస్సై రాఘవేంద్ర పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్ టీ ఓ అధ్యక్షులు రాజు



గద్దల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ లో అంబేద్కర్ జయంతి

### హాజరైన పిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్




**బోడుప్పల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. తన కలంతో భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన గొప్ప నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని బోడుప్పల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు టీఎన్జీవోల నివాళులు




**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్.ఎం.హుస్సని (ముజిబ్) ఆధ్వర్యంలో గృహకల్ప కార్యాలయంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి దేశానికి చేసిన ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, కోశాధికారి జె.బాలరాజ్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శస్త్ర, కేంద్ర సంఘ నాలుగో తరగతి నాయకులు ఖాదర్ బిన్ హసన్, యూనిట్ సభ్యులు ఐటీఐ సత్యనారాయణ, ఎక్సైజ్ కృష్ణ, పిఆర్ఓ. ముహమ్మద్ వహీద్ ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి, రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం.

## బలహీన వర్గాలకు స్వేచ్ఛను అందించిన నేత

### పిఎంసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి



**మేడిపల్లి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** తన కలంతో భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన గొప్ప నేత డా.అంబేద్కర్ పిఎంసి మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ గణేష్ నగర్ లో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండి రమ్య గౌడ్, సీనియర్ నాయకులు అల్వాల్ దేవేందర్ గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ రమేష్ స్థానిక ప్రజలు హాజరయ్యారు.

## ఆర్యవైశ్య సంఘం ఆత్మీయ సమ్మేళనం

### హాజరైన కాంగ్రెస్‌బీ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** ఉప్పల్ లక్ష్మా రెడ్డి కాలనీలోని ఆర్య వైశ్య సంఘం సభ్యులతో కలిసి ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పట్నం సునీత రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బంగారు పథకాలు




**మేడ్చల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** హైదరాబాద్ కూకట్పల్లిలోని జరిగినటువంటి సౌత్ ఇండియా కరాటే అండ్ కుంఫు పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన యూనివర్సల్ 369 కరాటే విద్యార్థులు 15 మంది బంగారు పతకాలు, సిల్వర్ పథకాలు సాధించడం జరిగిందని కరాటే మాస్టర్ గడ్డం సాయికుమార్ తెలిపారు. వీరందరినీ వచ్చే నెల మే 19 వ తేదిన జరగబోయే అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకి వీరితోపాటు మరొక 36 మందిని గోవా ఇంటర్నేషనల్ టోర్నమెంట్ కి తీసుకెళ్లడం జరుగుతుందని ,అంతర్జాతీయ స్థాయి కరాటే శిక్షణ ఇచ్చి ఇంటర్నేషనల్ గ్రాండ్ ఛాంపియన్షిప్ ట్రోఫీతో తిరిగి వస్తామని గడ్డం సాయికుమార్ తెలిపారు.


## రాజ బొల్లారంలో అంబేద్కర్ జయంతి



**మేడ్చల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మాజీ వార్డ్ సభ్యులు బ్రాహ్మణపల్లి నాగరాజు, కై రు సత్యనారాయణ, దుద్దు నాగరాజు కైరు చంద్రశేఖర్, శివ నూరి భాస్కర్ వినోద్ ఆధ్వర్యంలో రాజ బొల్లారం గ్రామంలో అంబేద్కర్ 133వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, ఆచరణలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని అన్నారు. బలహీన వర్గాల కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఎంపిటిసి రవి, మాజీ ఉప సర్పంచ్ నారాయణ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్లు పిల్లి లక్ష్మీనారాయణ, రెడ్డి పల్లి వెంకటేష్, బ్రాహ్మణపల్లి లక్ష్మి ,పోచయ్య, నాయకులు కురాకుల మల్లేష్ రమేష్ గుమ్మడిదల రాజేష్ ,దుద్దు వెంకటేష్, కురాకుల మహేష్ ,బ్రాహ్మణపల్లి మల్లేష్ ,బిక్షపతి లక్ష్మణ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పాస్టర్ సోలె మెన్ మృతి

### కన్నీటిసంద్రంలో మైసిరెడ్డిపల్లి గ్రామం




**మేడ్చల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మేడ్చల్ నియోజకవర్గ ప్రెసిడెంట్, సీయోన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ సొలొమోన్ రాజు గుండెపోటుతో మరణించారు. ఈ విషయంతో మైసిరెడ్డి పల్లి గ్రామమంతా కన్నీటిసంద్రంలో మునిగిపోయింది. మేడ్చల్ మండల్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతిమయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నాయకులు రాజమల్లా రెడ్డి, జగన్ గౌడ్, విజయందర్ రెడ్డి, రహీమ్ పాషా, యూనిస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉషారాణికి ఉగాది పురస్కారం



**మోత్కూరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నారాయణగూడ పద్మశాలి భవన్ లో ఆదివారం అఖిలభారత పద్మశాలి సంఘం సాహిత్య విభాగం అధ్యక్షులు చిక్క రామదాసు ఆధ్వర్యంలో పద్మశాలి కవి,కవయిత్రుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా మోత్కూర్ కు చెందిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి రేగోటి ఉషారాణి పాల్గొని తన అద్భుతమైన కవిత గానం చేసి,అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి,గడ్డం జగన్నాథం,డా.వి. త్రివేణిలో చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్నారు. పురస్కారం అందుకున్న సందర్భంగా రేగోటి ఉషారాణికి మోత్కూర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి కార్యవర్గం పక్షాన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# మహోన్నత మూర్తి అంబేద్కర్: ముస్త్యాల



**సిద్దిపేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత దేశంలోని కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నింపి, అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహోన్నతమైన మూర్తి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అందరికి స్ఫూర్తి అని ముస్త్యాల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని జప్తి నాచారం గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని ఆ గ్రామ అంబెద్కర్ సంఘం అధ్యక్షులు ముస్త్యాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముస్త్యాల నర్సింహులు, బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షుడు ముస్త్యాల నర్సింహులు, ముస్త్యాల యాదగిరి, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముస్త్యాల మహిపాల్ గ్రామ సీనియర్ రాజకీయ నాయకులు ముస్త్యాల యాదయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పటిష్టతో నిర్మించి రాజ్యాంగం వల్లే దేశం సుస్థిరంగా ఉందని దేశంలో మూడంచెల వ్యవస్థ ఏర్పాటు చేశారని, ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటుకు ఆయన నిరంతరము సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఎన్నో అవమానాలు అసమానతలు ఎదురైన లెక్కచేయని గొప్ప మహానుబావుడని అన్నారు. సమన్వయంతో పోరాడి సాధించుకున్న హక్కులు ఈరోజు మనం అనుభవిస్తున్న ఫలాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ముస్త్యాల రమేష్, ముస్త్యాల బాను, ముస్త్యాల కరుణాకర్, దాసరి పురుషోత్తం, అల్లం కనకరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి అంబేద్కర్ చిత్రపటం



**సిద్దిపేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** అట్టడుగు కులంలో జన్మించారు. తాను చదువుకున్న బడిలోనే అంటరానితనాన్ని చవిచూశారు. అడుగడుగునా వివక్షను ఎదుర్కొని ప్రపంచ మేధావిగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. దళిత సంఘర్షణ సమితి సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి ఎస్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కుంభాల రమేష్ జిల్లా కమిటీ నాయకులతో హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి అంబేద్కర్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొని అంబేద్కర్ నగర్ లో ప్రతి ఇంటింటికి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం దళితుడైన కారణంతో అడుగడుగునా వివక్షను ఎదుర్కొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెరక శేఖర్, టౌన్ అధ్యక్షులు ఎండి రజాక్, జిల్లా సహాయ కార్యదర్శి సతీష్, టౌన్ సహకార దర్శి వీరబత్తిని ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం పరశురాములు, తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, టి ఎస్ ఎస్ సిద్దిపేట మండల నాయకులు ఎండి గౌస్, ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వలేకనే జగన్ పై హత్యాయత్నం

### గోకవరం వైసీపీ నాయకుల ఖండన



**గోకవరం, ఏప్రిల్ 14 (నిఘ న్యూస్):** అడుగడుగునా నీరాజనాలతో సాగుతున్న అపూర్వయాత్రను చూసి ఓర్వలేక సీఎం జగన్ పై ప్రత్యర్థులు హత్యయత్నానికి పాల్పడ్డారని వైసిపి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా గోకవరంలో సొసైటీ చైర్ పర్సన్ దాసరి చినబాబు ఇంటి దగ్గర ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో స్థానిక వైసిపి నాయకులు ఈ విషయంపై తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ శనివారం విజయవాడలో సాయంత్రం ఐదు గంటల నుంచి కనివిని ఎరగని అశేష జన స్పందనతో సాగిన యాత్రలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యంగా చేసుకొని హత్యాయత్నానికి పాల్పడ్డారు అని అన్నారు. విజయవాడ సింగ్ నగర్ లో ఒక పాఠశాల కేంద్రంగా పక్కా ప్లాన్ తో ఆయన్ను అంతమొందించడానికి ప్రయత్నం చేశారని అన్నారు. కరెంటు లేని సమయాన్ని ఆసరాగా చేసుకుని బస్సుపై ఫ్లడ్ లైట్ వెలుగులో ఉన్న జగన్ గురి చూసి పదునైన వస్తువుతో గురి చూసి కొట్టారన్నారు. ఏది ఏమైనప్పటికి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం ప్రతిపక్ష పార్టీలు తగదన్నారు. ప్రజల్లో లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఈ రకమైన దాడులు చేయడం సరికాదన్నారు. ఎన్ని కుట్రలో కుతంత్రాలు పన్నినా జగన్ ఎదురుకోవడం సాధ్యం కాదని నాయకులు తెలిపారు. అతి తొందర్లోనే జగన్మోహన్ రెడ్డి కోలుకొని తిరిగి బస్సు యాత్ర ప్రారంభించాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, సొసైటీ చైర్ పర్సన్ దాసరి చినబాబు, వైకాపా ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, గుబ్బలమ్మ గుడి చైర్మన్ నరాల శెట్టి నరసయ్య, ఎంపీటీసీ తోలేటి రమ్యశ్రీ ప్రసాద్, వైకాపా టౌన్ కన్వీనర్ వీర్ల వెంకటేశ్వర్లు, బొడ్డపాటి వీర చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

### కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వానికి ఆకర్షితులై బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నాయకులు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హాఫీజ్ పెట్ డివిజన్ ప్రజెయ్ సిటీ నుండి బిఆర్ఎస్,బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు కొడాలి శ్రీధర్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ తెలంగాణలోని ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఇతర పార్టీల నేతలు చేరుతున్నారని భవిష్యత్తులో వారిని కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన తెలిపారు. ఎంపి ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా కష్టపడి పార్టీకి, అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరేందర్ గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు,కట్ట శేఖర్ రెడ్డి,ఆశీలశివ కుమార్, రాంబాబు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**మోత్కూరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మోత్కూరు బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా నాయకులు కందుకూరి ప్రకాష్ మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక న్యాయం భారతీయ జనతా పార్టీ తోటే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం తుంగలో తొక్కి మాదిగలకు ఒక ఎంపీ సీటు కూడా ఇవ్వకుండా అవమానపరిచి,అంబేద్కర్ సామాజిక న్యాయాన్ని అవమానపరిచిందని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ నూతన బిజెపి మేనేఫెస్టో విడుదల చేయడం హర్షనీయమని,నూతన మేనిఫెస్టో 70 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం కల్పించడం,ముద్ర యోజన పథకంలో రూ.50 వేల నుండి 20 లక్షల వరకు రుణం పొడిగింపు, నూతనంగా మూడు కోట్ల ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం,భవిష్యత్తులో ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా గ్యాస్ పంపిణీ చేయడం లాంటి పథకాలు ప్రవేశపెట్టడం నరేంద్ర మోడీ పనితీరుకు నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కొంతం నాగార్జున రెడ్డి,దొంతి నర్సింహా రెడ్డి,గౌరు శ్రీనివాస్,పట్టణ నాయకులు చేకూరు మల్లేష్,ఆరే శ్రీనివాస్,జక్కమోహన్ రెడ్డి, ముత్తినేని తిరుమలేష్,చాడ మంజుల, జినుకల దశరథ,సజ్జనం మనోహర్. ఏశబోయిన రమణ,నిలుగొండ మచ్చగిరి,అన్నెపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**దేవరుప్పుల, ఎప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు డాక్టర్.బిఆర్.అంబేద్కర్ ఆశాజ్యోతి అని,అంటరానితనంపై వివక్షను చట్టవిరుద్ధం చేస్తూ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్ర వహించాడని, 1950 న రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, అంబేద్కర్ అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని,భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్.బి. ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకిత మవుదామని కొనియాడారు. గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



**దేవరుప్పుల, ఎప్రిల్ 14 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్ లో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి సంబందించిన మాజీ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు,వారితో పాటు బిఆర్ఎస్ పార్టికి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు,మహిళా కార్యకర్తలు పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సి రెడ్డి. మిమ్మల్ని కాపాడుకునే బాధ్యత మాపై ఉందని,పార్టీలో మీకు ఉండే ప్రాధాన్యత మీకు ఉంటుందని, అందరం కాంగ్రెస్ పార్టీ కోసం పని చేయాలని,వచ్చే ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని,అసెంబ్లీ ఎన్నికలలో ఎంత మెజారిటీ వచ్చిందో అంతకంటే ఎక్కువ మెజారిటీ ఎంపి ఎన్నికల్లో రావాలని అన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో యువత నడవాలి

### యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యాలయంలో వేడుకలు




**పంజాగుట్ట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** నేటి యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని నిజాయితీ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యూత్ యాంటీ కరప్షన్ సత్కరించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి పాల్గొన్నారు. అంబేద్కర్ ఒక మతానికి చెందిన వాడు కాదని, బడుగు, బలహీన వర్గాల అందరి కోసం పోరాటం చేసిన మహానీయుడని అన్నారు. రాజ్యాంగ ఫలాలు దేశంలో అందరికి అందాలంటే అది అవినీతి రహిత సమాజంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ రాష్ట్ర కార్యదర్శి కొన్నె దేవేందర్, కుమార్, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశ జ్యోతి అంబేద్కర్



**సిద్దిపేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి పురస్కరించుకుని ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహనికి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్, జిల్లా ఐ ఎన్ టి యూ సి అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పర్శరాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ కొండపాక గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధి రమేష్ యాదవ్ లు, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, పీడిత ప్రజల బాగు కోసం,బడుగు బలహీన వర్గాల కుటుంబాల్లో వెలుగు నింపడం కోసం డా.బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుంచెం రవి, కొమ్ము భానుచందు తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనత బారిన పడకూడదు

## ప్రసూతి వైద్య నిపుణులు డా.సౌజన్య

**తాండూరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** శరీరంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉత్పన్నం కావడం ద్వారా ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గడంతో రక్తహీనత సమస్య ఏర్పడుతుందని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ వి. సౌజన్య వెల్లడించారు. రక్తహీనతకు గురైన వారిలో శరీరంలోని అవయవాలు సక్రమంగా పనిచేయకపోవడంతో వారికి అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ వి. సౌజన్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు రక్తహీనత విషయంలో తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి తప్పనిసరిగా ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించాలని, డాక్టర్ల సూచనలు ప్రకారం సమయానుసారంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు. రక్తహీనతకు లక్షణాలు తెలిపారు. నీరసంగా ఉండడం, తొందరగా అలసట కావటం, కాళ్ల వాపులు, శరీరం వాపు తదితర లక్షణాలు తెలిపారు. రక్తహీనతకు కారణాలు తెలిపారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోకపోవడం వలన, ఐరన్ పోలిక్ యాసిడ్ తగిన మోతాదులో ఉండకపోవడం, తదితర కారణాలు తెలిపారు. గర్భిణీ స్త్రీలు రక్తహీనతకు గురి అయినవారు రక్తహీనతను నిర్లక్ష్యం వహిస్తే కలిగే అనారోగ్య సమస్యలు వివరించారు. రక్తపోటుకు గురి కావడం, కిడ్నీ, గుండెకు అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. బరువు తక్కువ ఉన్న శిశువు పుట్టడం, నెలలు నిండకుండా ముందే ప్రసవం కావడం, గర్భంలోనే పిండం చనిపోవడం, గర్భస్రావం కావడం, ప్రసవానంతరం రక్తస్రావం అధికం కావడం రక్తస్రావం నిలుపుదల కాకపోతే ప్రత్యేక వైద్య సేవలు అందించవలసి ఉంటుందని తెలిపారు. ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు అందించడం, ఐరన్ సుక్రో జ్ సూదులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అవసరాన్ని బట్టి రక్తం ఎక్కించవలసి ఉంటుందని తెలిపారు. అయినా రక్తస్రావం నియంత్రణ కాకుంటే నగరంలోని ప్రధాన ఆస్పత్రులకు తరలించవలసిన పరిస్థితి దాపురిస్తుందని పేర్కొన్నారు. శస్త్ర చికిత్సతో



ప్రసవం అయితే వేసిన కుట్లు నయం కావడానికి అధిక సమయం పడుతుందని గుర్తు చేశారు. తదితర అనారోగ్య సమస్యలు సంభవిస్తాయని స్పష్టం చేశారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి డాక్టర్లను సంప్రదించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. డాక్టర్ల సూచనల మేరకు వైద్య పరీక్షలు తప్పనిసరి అన్నారు. అదేవిధంగా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని వెల్లడించారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు, విటమిన్ సి కలిగిన పండ్లు తీసుకోవాలన్నారు. ఆరోగ్య సూత్రాలు పాటించి, అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని దేవి నర్సింగ్ హోమ్ లో మహిళలకు, కిషోర్ బాలికలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ లో శ్రీరామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమాని ఉద్దేశించి అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి ఒక్క పౌరులకు స్వేచ్ఛగా బతికే రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నీ ఆదర్శంగా తీసుకోవాలని మహనీయులను మరువద్దని విశ్వవిజేత, అస్పృశ్యత నిర్మూలనను మహోద్యమంగా మలచిన యోధుడు, అంటరానితనాన్ని ప్రాలదొలిన భారతరత్న డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ కార్యదర్శి వెంకటరమణ. మాజీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఆర్గనైజర్ సెక్రెటరీ తిరుపతి యాదవ్. జనరల్ సెక్రెటరీ డాక్టర్ మల్లేష్ ,రఫీ జాయింట్ సెక్రెటరీ నరసింహారెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్ వసంతరావు ప్రసాద్ వెంకటరెడ్డి రెహమాన్. ప్రసాద్ రావు. సుధాకర్ రెడ్డి. పార్థుడు. బోర పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో అంబేద్కర్ జయంతి

## పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి



**పాలకుర్తి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** పాలకుర్తి పట్టణ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు బలం ఇచ్చిన నాయకుడు పసిపాప లాంటి భారత దేశానికి నడక నేర్పిన దార్శనికుడు ప్రజలందరూ ఒక్కటే అని నమ్మే సమాజహితుడు మన అంబేద్కరుడు అని కొనియాడారు. ఆర్థిక వేత్త న్యాయ కోవిదుడు రాజనీతిజ్ఞుడు అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదాం అని అన్నారు. నేడు ఆయన జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ, ఆయన ఇచ్చిన రాజ్యాంగాన్ని ఆచరిద్దాం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగని కుమారస్వామి జనగామ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్, పాకుర్తి మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, గాదెపాక భాస్కర్ మాదిగ పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్ , నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ గంగు కృష్ణమూర్తి, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య గౌడ్ , పాలకుర్తి మండల మహిళా అధ్యక్షురాలు బండి పెళ్లి మనమ ,ఎంపిటిసిలు కమ్మగాని పుష్పలీల, మానస భాస్కర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్, పాలకుర్తి మండల యూత్ అధ్యక్షులు మదాసు హరీష్, మాజీ ఎంపీపీలు గద్దం యక సోమయ్య, శ్రీనివాస్ గౌడ్, గుగ్గిల ఆదినారాయణ, పోగు శ్రీనివాస్, పన్నీర్ వెంకన్న, ఫోనెక్స్ యాకన్న,కమ్మగాన్ని శోభన్, శ్రీనివాస్, డాక్టర్ రవి రాథోడ్ తదితరులు అనుబంధ సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యాలయం లో అంబేద్కర్ జయంతి



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారిలు కొనియాడారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా విశాఖపట్నం ఎండాడ లా కాలేజ్ రోడ్ లో ఉన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎస్.సి విభాగం అధ్యక్షులు బోని శివ రామ కృష్ణ నిర్వహణలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలాగురువులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గొల్ల బాబురావు, మేయర్ హరి వెంకట కుమారి, శాసనమండలి సభ్యులు పండుల రవీంద్రబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రవిరెడ్డి హాజరైన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాబురావు మాట్లాడుతూ ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి పాలన ద్వారా అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ఈ జాతి సమానత్వం కోసం కడశ్వాస దాక అలుపెరగని పోరాటం చేసి, కేవలం చదువే ఆయుధంగా వివక్షపై రాజీలేని పోరాటం చేసిన ధీరుడు లాంటి అంబేత్కరులు తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు జాన్ వెస్లీ, పేర్ల విజయ్ చందర్ కొండా రాజీవ్ గాంధీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, పేడాడ రమణి కుమారి,అనుబంధ విభాగాల అధ్యక్షులు కృపా జ్యోతి, కె.వి బాబా, అప్పన్న నాయకులు జగ్గుపల్లి అప్పలరాజు అల్లంపల్లి రాజబాబు వంకాయల మారుతి ప్రసాద్,షరీఫ్, పిఎస్ఎన్ రాజు (రవి) సుజాత సత్యనారాయణ యువశ్రీ, రాజేశ్వరి, మల్లేశ్వరి, నరేష్, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో అంబేద్కర్ జయంతి



**రామంతపూర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారతరత్న డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం రామంతపూర్ డివిజన్ దళిత మోర్చా అధ్యక్షుడు పడిగం నాగేష్ ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్ ప్రధాన రహదారి పెద్ద చెరువు కట్ట పైన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి , బాలకృష్ణ నగర్ లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి బిజెపి దళిత మోర్చా సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు, ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ ముత్తినేని జగదీష్, రేవు నరసింహ కురుమ, వేముల వెంకట్ రెడ్డి, తాళ్ల బాలకృష్ణ గౌడ్, వెంపటి శ్రీనివాస్, వల్లపు జగన్ యాదవ్, సంకూరి కుమారస్వామి, వులు గోండ నారాయణదాసు, కంద కట్ల దయానంద రెడ్డి, పో రెడ్డి మహేశ్వర్ రెడ్డి, రాపోల్ మహేందర్, వంగాల సంతోష్ గుప్తా,గుండె బిక్షపతి, సిహెచ్ రాములు, గోగుల మధు, పలుగుల అంజయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్, నేరేడి రమేష్, తమ్మలి రవి, ఉపేందర్ యాదవ్, పబ్బాలా రామకృష్ణ, బొడ్డుపల్లి ఆనంద్, తాళ్ల మంగ గౌడ్, అంబటి భాగ్యలక్ష్మి,అరుణ, వీణ, స్వర్ణ షిండే, ప్రేమలత, శీలం సుధా, జయమ్మ తదితర కార్యకర్తలు, మహిళా సోదరీమణులు భారీ ఎత్తున తరలివచ్చి నివాళులు అర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గోకవరం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో పాల్గొన్న రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా( అంబేద్కర్) రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పిట్ట వరప్రసాద్ కాకినాడ జిల్లా, తూర్పు పశ్చిమ ఉభయ గోదావరి జిల్లాలలో జయంతి వేడుకలలో పాల్గొన్నారు. ముందుగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ మేధావి ఈ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన వ్రాసిన రాజ్యాంగం లేకపోతే మన బ్రతుకులు మారేవి కాదని సింబల్ ఆఫ్ ఈక్వాలిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అందుకే ఆయన అందరివాడు అయ్యారని అన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులు



**మోత్కూరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం అంబేద్కర్ 133 వ, జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ తన చిన్నతనం నుంచే ఉద్యమాల లక్షణాలను అలవార్చుకొని అణగారిన వర్గాల సమస్యలపై నిరంతరం శ్రమించారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అవిశెట్టి అవిలిమల్లు,గుండగొని రామచంద్రు, వంగాల సత్యనారాయణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పల్లెపంగ నర్సింహ్మ,పొలినేని స్వామి రాయుడు బొడ్డుపల్లి మైసయ్య బాలెంల మధు, సురేష్,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**అంబర్ పేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగి సమాజానికి తమ వంతు సేవలు అందించాలని తెలంగాణ బిసి విద్యార్థి విభాగం నాయకులు రాజశేఖర్ గంగపుత్ర అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని అంబర్ పేట శ్రీ రమణ చౌరస్తా, అంబర్ పేట డివిజన్లోని రఘునాథ్ నగర్ లో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంపల్లి వెంకట్ గౌడ్,పల్లె రాజు, రఘు,బాబు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో.. అంబేద్కర్ జయంతి వేడుకలు



**బాగ్ అంబర్ పేట్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప దేవాలయం వద్ద, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. అనంతరం గౌతమ్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయా సాధనకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు చుక్క జగన్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ దత్తు ముదిరాజ్, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అజయ్ కుమార్, సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఏడెల్లి భాస్కర్, రోహిత్ రాజ్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మల్లేష్, సెంట్రల్ జిల్లా అధికారిక ప్రతినిధి ధనంజయ తదితరులు పాల్గొన్నారు.



భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్ తదితరులు.

*-అంబర్ పేట్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*




బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 జయంతి వేడుకలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డి, కార్పొరేటర్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, శ్రీధర్ గౌడ్, విశ్వనాథ్, నగేష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు బ్రహ్మన్న గౌడ్, మైసగల్ల మల్లేష్, శ్రీహరి గౌడ్, కీర్తన్ రెడ్డి, మోతె రాజు, మైసగల్ల శ్రీకాంత్, బొల్లం శశి తదితరులు పాల్గొన్నారు.

-బోడుప్పల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):

## జలాల్ పూర్ సమస్యల పరిష్కారానికి భరోసా

### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి



**తాండూరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు నగేష్ యాదవ్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జలాల్ పూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులను ఆదేశించి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు నగేష్ యాదవ్ తో పాటు రాంప్రసాద్, సిద్దు గౌడ్, సురేష్ నాయక్, వీరేందర్ వీరందరూ కలిసి రాంప్రసాద్ వివాహం ఆహ్వాన శుభలేఖ పత్రిక అందించారు. వివాహా శుభకార్యానికి వచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డితో కోరారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో వర్ల కుమార్



**మొవ్వ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నరసం పాలెం గ్రామంలో పామర్రు నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభ్యుదయవాదులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిఎంసి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు



**మేడిపల్లి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పథకాలను మెచ్చి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ సహకారంతో ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి సమన్వయంతో రెండో వార్డు ఇంచార్జ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీలత నాయక్ ఆధ్వర్యంలో ధరణి కాలనీ అధ్యక్షులు మంచాల ప్రకాష్, ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్ గౌడ్, కాలనీ సంయుక్త కార్యదర్శులు ఆకుల రాజు, కే.శేఖర్ గౌడ్ సంయుక్త కార్యదర్శి పల్సం రవి గౌడ్, చింతం చంద్రశేఖర్, ఇదినూరి యాదవ రెడ్డి, గోపిరెడ్డి కృష్ణారెడ్డి, మెరుగుశ్యామ్ సుందర్ రెడ్డి, మామిడాల రాజిరెడ్డి, రామాంజనేయులు, దూడక యాదగిరి, గుగులోతు రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధేనియా నాయక్, మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శారద గౌడ్, మహిళా నాయకురాలు నిర్మల పాల్గొన్నారు.

## ఆరణి సత్యవతి కి వాకర్స్ సన్మానం



**తిరుపతి, ఏప్రిల్ 14(నిఘా న్యూస్):** అసెంబ్లీ ఎన్నికలు ప్రచారంలో భాగంగా మున్సిపల్ పార్కు విచ్చేసిన ధరణి సత్యవతి కి వాకర్ అసోసియేషన్ నాయకులు జగన్నాథం, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆరని సత్యవతిని ఘనంగా సన్మానించారు.తిరుపతి మున్సిపల్ పార్క్ వాకర్స్ వినాయక సాగర్ వాకర్స్ మహిళలను టిడిపి,జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు సతీమణి ఆరని సత్యవతి వాకార్స్ ను కలసి గాజు గ్లాసు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆరని కుటుంబ సభ్యులు వాకర్స్ స్థానికులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం



## ఉత్తరాంధ్ర సమన్వయకర్త ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

అనకాపల్లి ఏప్రిల్14 (నిఘా న్యూస్): అనకాపల్లిలోని వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ భవనంలో వైఎస్ఆర్సిపి ఎంపీ ఎన్నికల కార్యాలయాన్ని ఉత్తరాంధ్ర సమన్వయకర్త ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రారంబించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వైకాపా అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించే రీతిగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని ఎంపీ వైవి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం ఎన్నికల్లో గెలుపుకు శుభ చూచిక అని, సుదీర్ఘ రాజకీయ అనుభవం కార్యకర్త స్థాయి నుంచి ఉపముఖ్యమంత్రి స్థాయి వరకు చేరుకున్న బూడి ముత్యాలనాయుడు ప్రస్థాన గొప్పతనాన్ని ఎంపీ సత్యవతి కొనియాడారు. నిస్వార్థ రైతు బిడ్డ కు ఎన్నికలలో పట్టం కట్టాలని, తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థులను పార్టి అద్యక్షులు బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు ప్రజలలోనే ఉంటానని, ప్రత్యర్థి పార్టీ నాయకులు పెత్తందారులని తను రైతు బిడ్డనాని ప్రజలలో ఒకడినని నిత్యం అందుబాటులో ఉండే తనను ఎమ్మెల్యే అభ్యర్థులను ఆదరించాలని ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు కోరారు. తొలుత అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు, దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపి సత్యవతి, ఎమ్మెల్యే అభ్యర్థి భరత్, నియోజకవర్గాల నాయకులు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అడ్లూరి

**ధర్మపురి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ధర్మారం మండలంలోని అన్ని గ్రామాలలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్లూరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఘనంగ నివాళులర్పిస్తున్నామని, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి అని తెలిపారు.పేద దళితుల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ అని వారి స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి పథంలో కొనసాగుతామని, ప్రతి ఒక్కరూ వారు చూపించిన బాటలో నడవాలని ఈ సందర్భంగా తెలిపారు.నేను చేపట్టిన పదవులన్నీ భారత రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెట్టిన భిక్షనేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,ఉపాధ్యక్షుడు కాంపెల్లి రాజేశం,జిల్లా నాయకులు రూప్ల నాయక్, విఎస్ఎస్ మాజీ చైర్మన్ దేవి జనార్ధన్,ఏఎంసి



మాజీ చైర్మన్ కొత్త నర్సింహులు యూత్ అధ్యక్షులు గంధం మహిపాల్,ఓరెం చిరంజీవి,దేవి లావణ్య, దేవి రాజలింగు,బాస తిరుపతి రావు, దళిత నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**పెబ్బేరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని వాడవాడలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీల ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రంగాపురం, కొత్త సూగుర్, బునియాదిపురం, తోమాలపల్లి వివిధ గ్రామాలలో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగాపురం గ్రామంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోదుడన్నారు. ప్రభుత్వ ఫలాలందరికి చెందాలని, సామాజికంగా, ఆర్థికంగా అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపొందించడంతో నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహౌన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. కాగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని పాఠశాలల్లో అన్ని గ్రామ పంచాయతీలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు




**మోత్కూరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మోత్కూర్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం మోత్కూరు మున్సిపాలిటీ లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 100 మంది నాయకులు ఎమ్మెల్యే మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్ లెంకల సుజాత వేణు,కో ఆప్షన్ మెంబర్ గనగాని నరసింహ,ఏబి నబి,బిజెపి మాజీ అధ్యక్షులు బయ్యాని రాజు, శాఖ గ్రంథాలయ చైర్మన్ కోమటి మచ్చ గిరి తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి మారారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ,జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలమల్లు, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు,కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కృష్ణా జిల్లా సభ్యులు పాల్ సుబ్రహ్మణ్యం వెంకట్ శ్రీను రాజశేఖర్ కిరణ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

*-మొవ్వ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

## టిడిపిలో చేరిన మహిళ నేతలు



**చంద్రగిరి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** ప్రజారాజ్యం పార్టీ మాజీ మహిళా నాయకురాలు ఈ.దీప తెలుగుదేశం పార్టీలో చేరారు. తిరుపతి రూరల్ మండలంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో ఆమె పసుపు జెండా కప్పుకున్నారు. ఆమెతో పాటు తిరుచానూరు పంచాయతీ, అంబేద్కర్ కాలనీకి చెందిన జి.నాగరాజు, జి.కిషోర్, జి.అంకమ్మరావు, టి.అంకమ్మారావు, కె.ఆంకమ్మరావు, టి.నాగ, టి.అంకమ్మరవు, టి.గోపి, జి. అరుణ్ తేజ, టి. రామ్మూర్తి, బి.తిరుపతయ్య, టి.పవన్, జి.శివయ్య, జి.సులోచన, జి.అంకమ్మ, జి.చినమ్మ, టి.నాగలక్ష్మి, టి.మంగమ్మ, జి.అంకమ్మ, జి.వెంకట గోపి, బి. లక్ష్మి, టి.తిరుపతమ్మ, టి.సుబ్బ లక్ష్మి, వి.కనకరావు, వి.గోపి, వి.అంకమ్మ, వి.ఆదినారాయణ, వి.సురేష్ లు పార్టీలో చేరారు. ఇంత మంది నాపై నమ్మకంతో పార్టీలో చేరుతున్నందుకు సంతోషంగా ఉందని పులివర్తి నాని అన్నారు. ప్రతి ఒక్కరికి ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. పులివర్తి నాని గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తామని దీప తెలిపారు. నిజాయితీపరుడైన పులివర్తి నాని ని గెలిపించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు

## వేలేరుపాడులో అంబేద్కర్ జయంతి వేడుకలు



**వేలేరుపాడు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా ఆటో సెంటర్ నందు ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి మాచర్ల హరిబాబు, మునీర్ దుర్గారావు జానీ బాబు, జెడ్పిటిసి రామ్ లక్ష్మి సర్పంచ్ కట్టే ఉదయ్,మాచర్ల లక్ష్మి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ఉంది కాబట్టే మనం సంతోషంగా ఉన్నామని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, మనుషులు అంతా సమానమే అని చాటి చెప్పిన మహానేత అని తెలిపారు. అనంతరం జయంతి సందర్భంగా పార్టీలకు అతీతంగా అందరూ హాజరై పుట్టినరోజు వేడుకలను కేకు కట్ చేయడం జరిగింది.తర్వాత కేక్ పీస్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామలక్ష్మి, సర్పంచ్ కట్టే ఉదయ్, ట్రైలర్స్ అసోసియేషన్స్ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షురాలు మాచర్ల లక్ష్మి, ఎంపీటీసీలు దుర్గారావు, మునీర్, హరిబాబు, సుమన్, గెరా చక్రి, జాన్ బాబు, కాపుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



చిలుకా నగర్ డివిజన్ లో వివిధ కుల సంఘాల సభ్యులతో కలిసి ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎం.పి అభ్యర్థి పట్నం సునీత రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ రజిత రెడ్డి వివిధ కుల సంఘాల సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

*-చిలుకా నగర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):*



దళిత బహుజన అభివృద్ధికి కృషి చేసిన మహనీయులు అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్లోని వెస్ట్ క్రాంతి కాలనీ అశోషియేషన్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తేశ్వర్, కళ్యాణ్, క్రిష్ణయ్య గౌడ్ రాఘవేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి శివరాజు నర్సింహులు తిరుమలేష్ యాదయ్య, విజయ్ నాయక్, మల్లారెడ్డి, మోహన్ రెడ్డి మధు, శ్రీనివాస్ పాండు గౌడ్ నాని, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

*-మేడిపల్లి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*



మీర్పేట్ కార్పొరేషన్ 27వ డివిజన్ లోని సిర్లా హిల్స్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో స్థానిక కార్పొరేటర్, మీర్పేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పెండ్యాల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

*-బాలాపూర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*



పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో డా. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎస్ఐ సాయి ప్రసన్న కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన సిఐ మహేందర్ రెడ్డి.

*-పాలకుర్తి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

## పీర్జాదిగూడలో అంబేద్కర్ జయంతి



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సిద్ధాగోని సుదర్శన్ గౌడ్ బండారి రవీందర్, మహమ్మద్ షబ్బీర్ అలీ, మహదేవ్ ప్రసాద్ రాజు, భానుచందర్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్ధగోని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్నారు.. ఈ సందర్భంగా బండారి రవీందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచయిత, అణగారిన వర్గాలలో సాంఘిక, రాజకీయ, నిత్య సమరశీలి బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు యార్వ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ధర్మపురి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 2013-14వ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు,పాఠశాల కరస్పాండెంట్ గోనె లక్ష్మీనారాయణ,రాజమౌళి, ఎండీ అహ్మద్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కబ'డ్డీ' షురూ...!

- అంతర్ జిల్లాల స్థాయిలో పోటీల నిర్వహణ
- కబడ్డీ కూతతో పోటీలను ప్రారంభించిన దయాకర్ రెడ్డి



**కూసుమంచి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** శ్రీరామనవమికి మూడురోజుల ముందే పాలేరు నియోజకవర్గంలో ఆహ్లాద వాతావరణం నెలకొంది. కూసుమంచి మండలం జీళ్లచెర్వుకు చెందిన పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కబడ్డీ కూత కూసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహెూత్సవాన్ని పురస్కరించుకుని గ్రామీణ క్రీడ కబడ్డీకి తొలి ప్రాధాన్యత ఇస్తూ పోటీలకు శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులను అభినందించారు. ఆహ్లాద వాతావరణంలో పోటీలను ముగించాలని కోరారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ఉంటుందని దయాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## విజయవాడ నుండి భద్రాచలంకు రైలు



**కారేపల్లి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** విజయవాడ భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం), భద్రాచలం రోడ్డు విజయవాడ మధ్య ప్యాసింజర్ రైలును దక్షిణ మధ్య రైల్వేఅధికారులు పునఃప్రారంభించారు. ఈ రైళ్లను 21 వరకు నడిపిస్తామని ప్రకటించారు. విజయవాడలో మొదలు కానున్న ప్యాసింజర్ రైలు ఖమ్మం, డోర్నకల్, కారేపల్లి మీదుగా కొత్తగూడెం (భద్రాచలం రోడ్డు) వరకు నడుస్తుంది. తిరిగి కొత్తగూడెంలో మొదలై ఇదే మార్గం ద్వారా విజయవాడ చేరుకుంటుంది.

# బిల్డర్ మోసాలకు రోడ్డెక్కిన ప్లాటు ఓనర్స్

## ఎమినిటీస్ ను సైతం వదలకుండా ఆక్రమణలు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్14 (నిఘా న్యూస్):** నిజాంపేట్ ప్రజల సొంతింటి కళలను సొంతం చేసుకునేందుకు లక్షలు పెట్టి ప్లాట్లు కొంటున్న నగర వాసులను అక్కడక్కడ కొంతమంది బిల్డర్ కాసులకు కక్కుర్తిపడి పడి మోసాలకు పాల్పడుతున్నారు. భారీ బహుళ అంతస్తులను నిర్మించి రంగు రంగుల బ్రోచర్లను తయారుచేసి, అన్ని ఏమినిటిస్ కల్పిస్తామని ముందు చెప్పి ప్లాటును బిల్డర్ ద్వారా కొనుగోలు చేసిన తర్వాత మరో బ్రోచర్‌ను తయారు చేసి అందులో కొన్ని ఏమినిటీస్ స్థలాలను తీసేసి వాటిని వాణిజ్య వ్యాపారాలకు వాడుకుంటున్నారు. అంతే కాకుండా మిగతా ఖాళీ స్థలాలను కూడ ఇతరులకు అమ్ముకుంటున్నట్లుగా సమాచారం.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వజ్ర ప్రతీక్ బిల్డర్ ప్లాట్లు కొనే ముందు ప్లాటు ఓనర్స్ కి ఇచ్చిన మాటకు కట్టుబడి లేకపోవడంతో పాటు ప్రజా అవసరాల కోసం కేటాయించిన పబ్లిక్




ఏమినీటిస్ స్థలాలను సైతం ఆక్రమించి వాణిజ్య వ్యాపారాలకు అద్దెకు ఇవ్వడంతో ఆదివారం ప్లాటు ఓనర్స్ తమ అపార్ట్మెంట్ ల ముందు ధర్నాకు దిగి తమ ఎమినిటిస్ స్థలాలు తమకు దక్కాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్లాటు ఓనర్స్ మాట్లాడుతు బిల్డర్ ఫ్లాట్స్ అమ్మేముందు చెప్పిన నియమాలు కట్టిన తరువాత లేవు బ్రోచర్ లో చూపించిన ప్లాన్ ఒకటి, కట్టింది ఇంకొకటి అప్పుడు ప్లాన్ లో ఉన్న క్లబ్ హౌస్ కాంపౌండ్ వాల్ ఇప్పుడు లేదు దాని తీసేశారన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో విజేత సుపర్ మార్కెట్ పెట్టి దానికి అడ్డుగా వస్తుందని కాంపౌండ్ వాల్ ను తొలగించారు. వజ్ర ప్రతిక్ నిర్మాణంలో అప్రూవల్ చేసిన ప్లాన్ లో కొన్ని మార్పులు జరిగాయి. అపార్ట్మెంట్ ముందు కాంపౌండ్ వాల్ కట్టకుండా కామన్ పబ్లిక్ ను ప్రవేశం కల్పించారు. కమ్యూనిటీ బ్లాక్ మధ్యలో వాల్ లేదు గ్రీనరీ లేదు. వజ్ర ప్రతీక్ వాళ్లు ఇచ్చిన సేల్స్ బ్రోచర్ లో 60 వేల స్క్వేర్ ఫీట్ రెసిడెన్స్ ఓనర్స్ వెళ్లి అడుగుతే మీకు ఫ్రీగా టు ఫ్లోర్స్ ఇచ్చాను. అంటూ మిగతా మూడు ఫ్లోర్లు నేనే కట్టుకుంటాను మీరు ఎవరికీ కంప్లైంట్ చేసుకుంటారో చేసుకోండని ప్లేటు పిరాయించేశడాన్నారు. బిల్డర్ మోసాలకు బలైన తామ గోడును ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆవేదన చెందారు హెచ్ఎండిఏ నిబంధనల ప్రకారం వాల్ ఎందుకు కట్టలేదు. అధికారులు దీనికి ఎలా ఎన్ఓసి ఇచ్చారని అధికారులకుపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట తప్పిన బిల్డర్ కొనే ముందు తమకు లేఅవుట్‌లో చూపిన విధంగా తమ ఎమినిటీస్ స్థలాలు తమకు దక్కే వరకు తమ పోరాటం ఆందోళన నిరసన కార్యక్రమాలు ఆగకుండా నిరంతరం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## రాజ్యాంగ నిర్మాతకు మాజీ ఎమ్మెల్యే నివాళి

### అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపు



**దమ్మపేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా దమ్మపేట మండలం మొద్దులగూడెంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆయన ఒక జాతికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ఆరాధ్య దైవమన్నరు. వారు రూపొందించిన రాజ్యాంగం ద్వారానే మనం రిజర్వేషన్లు పొందుతున్నామని అన్నారు. వారి చూపిన స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సాధించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్ వేంపాటి భారత్, పర్వతనేని ప్రభాకర్ రావు మాజీ సర్పంచ్ సున్నం రాము, దొడ్డ నాగేశ్వరరావు బాల శ్రీను వాడపల్లి యేసు, వాడపల్లి నాని, నరకుల్ల శ్రీను, బాల శ్రీను పాల నాగబాబు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన పామర్రు వైసిపి నేతలు



**మొవ్వ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** చంద్రబాబు సమక్షంలో కండువా కప్పుకున్న మండవ రత్నగిరి ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పామర్రు టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు టీడీపీ జాతీయ అధ్యక్షుల ఆధ్వర్యంలో మొవ్వ మండలానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు మండవ రత్నగిరి టీడీపీలో చేరారు. ఈ మేరకు మొవ్వ నుండి రేపల్లెలో చంద్రబాబు బస చేసిన ప్రాంతానికి భారీ కార్ల ర్యాలీతో వెళ్లి చేరారు. రాష్ట్ర అభివృద్ధి టీడీపీతో మాత్రమే సాధ్యం అన్నారు. ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి ఎన్నో హామీలిచ్చి, నెత్తిన చెయ్యి పెట్టి అధికారంలోకి వచ్చాక దగా చేశాడు. అలాంటి దగా కోరు పాలకులు రాష్ట్రానికి అవసరం లేదని వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్త అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి పర్యాయ పదమే అంబేద్కర్

### బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్



**మల్కాజ్గిరి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆల్వాల్ లోని అంబేత్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ వౌడ్ మాట్లాడుతూ సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన కృషికి దేశప్రజలు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారన్నారు. సాంఘిక సంస్కర్తగా అంబేద్కర్ తన జీవితాన్ని కులవివక్షను రూపుమాపడానికి అణగారిన, వెనుకబడిన వర్గాలను ఉద్ధరించేందుకు అంకితం చేశారని అన్నారు.నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇంద్రమ్ రజక, నర్సింహ యాదవ్,మధుసూదన్ గౌడ్,అశ్విన్,ఆశిష్,కుమార్, ప్రణయ్ కూర్మ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం జలంధర్ కు మహానంది పురస్కారం



**పాలకుర్తి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చిందు యక్షగాన కళాకారుడు గడ్డం జలంధర్‌కు ఉగాది మహానంది జాతీయ పురస్కారం వరించింది తెలుగు వెలుగు సాహితీ వేదిక హైదరాబాదు త్యాగరాయగానసభలో ఆదివారం ఉగాది మహానంది జాతీయ పురస్కారంను జలంధర్‌కు అందజేశారు. మహానంది మెడల్ శాలువాతో ఘనంగా సత్కరించారు. జాతీయ పురస్కారం రావడం పట్ల గ్రామ ప్రజలు పలువురు ప్రజా సంఘాలు సాహితివేత్తలు జలంధర్‌కు అభినందనలు తెలియజేశారు. ప్రముఖ సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు



**పోలవరం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సొబ్బన మోహన్, జైభీమ్ సైనిక్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పోలవరం డిఎస్పీ ఎన్ సురేష్ కుమార్ రెడ్డి, స్థానిక ఎస్ఐవన్ కుమార్, అడ్వకేట్ సొబ్బన ఆనంద్,డాక్టర్.బీరా విజయబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ నవ భారత నిర్మాత,భారత రాజ్యాంగం రూపకర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకోవడం,ఆయన్ని స్మరించుకోవడం అందరి భాధ్యత అని అన్నారు.ఆయన ఒక కులానికో,మతానికో చెందిన నాయకుడు కాదని యావత్ ప్రపంచానికి మార్గ దర్శకుడని, మేధావని కొనియాడారు. సమాజంలో కులాల మధ్య అంతరాలను తగ్గించి మనుషులంధరు ఒక్కటేనని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.ఆయన చూపిన బాటలో అందరు పయనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో దళిత సంఘాల నాయకులు.వివిధ వర్గాల నాయకులు హాజరయ్యారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో ఆదివారం బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మండల ఎంపీపీ బుర్ర రేఖ గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బాటలో మనమంతా నడవాలని ఆయన ఆశయాలను కొనసాగించినప్పుడే నిజమైన నివాళి అని అన్నారు.



# విశాఖలో కిడ్నాప్ కలకలం

- గంటల వ్యవధిలో కిడ్నాపైన వ్యక్తి గుర్తింపు
- నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వివాహేతర సంబంధమే కారణం



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** నగరంలో రద్దీగా ఉండే బీచ్‌రోడ్డులో శనివారం మధ్యాహ్నం అందరూ చూస్తుండగా కిడ్నాప్ జరగడం కలకలం సృష్టించింది. కామత్ హొటల్ ఎదురుగా ఫుట్‌పాత్‌పై వాచీలు విక్రయిస్తుంటారు. అక్కడ సిల్వర్ కలర్ ఇండికా కారులో నుంచి ఓ వ్యక్తి దిగి వాచీలు చూస్తున్నారు. ఈలోగా ఆ కారు వెనుకే మరో కారు(స్విఫ్ట్ డిజైర్)లో వచ్చిన నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు వాచీలు చూస్తున్న వ్యక్తిని బలవంతంగా తమ కారులోకి ఎక్కించుకుని అక్కడి నుంచి తీసుకుపోయారు. వాచీలు అమ్మే వ్యక్తి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. కిడ్నాప్ అయిన వ్యక్తి ఎక్కిన కారు డ్రైవర్ ఎం.వి.పి. స్టేషన్‌కు వెళ్లి కారులో ఉండిపోయిన ల్యాప్‌టాప్, సెల్ ఫోన్‌ను అప్పగించాడు. రుషికొండ రాడిసన్ బ్లూ వద్దకు వెళ్లడానికి సంపత్ వినాయక ఆలయం వద్ద కారు ఎక్కినట్టు డ్రైవర్ పేర్కొన్నాడు. దీంతో పోలీసులు ఉరుకులు పరుగులు పెట్టారు. ఎట్టకేలకు సదరు వ్యక్తిని పోలీసులు పట్టుకోగలిగినా ముందు కిడ్నాప్ బంగారం దోచుకున్నారని చెప్పిన వ్యక్తి, ఆ తర్వాత అబ్బే అలాంటిదేమీ లేదన్నాడు. విశ్వసనీయ సమాచారం ప్రకారం శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన వ్యక్తికి విశాఖలోని ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉంది. ఆమెను కలవడానికి శనివారం విశాఖ వచ్చాడు. మహిళ తాలూకా మనుషులు ఈ విషయం తెలుసుకుని, సంపత్ వినాయక్ ఆలయం నుంచి అతడిని వెంబడించారు. బీచ్‌రోడ్డులోని కామత్ హొటల్ వద్ద ఆగి వాచీలు చూస్తుండగా కిడ్నాప్ చేసి, అప్పుఘర్ వైపు తీసుకుపోయారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వాచీలు అమ్ముకునే వ్యక్తి పోలీసులకు సమాచారం అందించాడు. రంగంలోకి దిగిన పోలీసులు కిడ్నాప్ కాబడిన వ్యక్తిని, నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. ముందు తనను కిడ్నాప్ చేశారని, తన వద్ద ఉన్న బంగారం దోచుకున్నారని చెప్పిన వ్యక్తి, ఆ తర్వాత ప్లేటు మార్చాడు. అతడి వద్ద ఉన్న బంగారం సైతం రోల్డుగోల్డేనని పోలీసులు గుర్తించారు. వివాహేతర సంబంధం బయట పడుతుందనే కారణంతో ఫిర్యాదు చేసేందుకు వెనుకాడినట్టు తెలిసింది. దీంతో ఏం చేయాలో తెలియక పోలీసులు తలలు పట్టుకున్నారు. అయితే ఈ విషయం సంచలనంగా మారడంతో మహిళ భర్తతో పాటు మరో నలుగురిపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్టు ఎం.వి.పి.కాలనీ ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఇదిలావుండగా ఆరిలోవ స్టేషన్ పరిధిలో శ్రీకృష్ణాపురం వద్ద జరిగిన ఓ యువకుడి హత్య చేసిన కేసులో సైతం వివాహేతర సంబంధం కారణంగా ప్రాథమిక దర్యాప్తులో తేలినట్టు తెలిసింది.

# చరిత్ర ఉన్నంత కాలం అంబేద్కర్ ఉంటారు

### అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పాలన

### బిఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఖమ్మం, ఏప్రిల్ 14(నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసికెళ్లాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం నామ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పాలన సాగించి, దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. అంతేకాకుండా సచివాలయానికి కూడా ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, పగడాల నాగరాజు, దిండిగాల రాజేందర్, బొమ్మెర రామ్మూర్తి, సుబ్బారావు, ఉప్పల వెంకట రమణ, చిత్తారు సింహాద్రి యాదవ్, శీలంశెట్టి వీరభద్రం, ముస్లిం మైనారిటీ నాయకులు తాజుద్దీన్,




పార్టీ నాయకులు చెరుకుమల్లి రవి, వాకదాని కోటేశ్వరరావు, బెల్లం వేణు, మేకల సుగుణారావు, పలువురు కార్పొరేటర్లు జ్యోతిరెడ్డి, తదితరులతో పాటు నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు,కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## రాజానగరం నుండి..

# టిడిపి రెబల్ గా బర్ల పోటీ

**కోరుకొండ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గం నుండి 2019 మరియు 2024 లో రెండుసార్లు తెలుగుదేశం పార్టీ సీటు ఆశించి భంగపడడం జరిగింది కారణం ఇప్పటివరకు అగ్రకులాలకె ప్రాధాన్యత ఇస్తు వస్తున్న తెలుగుదేశం పార్టీని బలహీన వర్గాలకు చెందిన బర్ల బాబురావు రాజానగరం నియోజకవర్గం నుండి బీసీ నాయకుడిగా సీటు ఆశించడం జరిగింది. ఎందుకు అంటే ఒక లక్ష 55 వేల మంది బలహీనవర్గాల ఓట్లు కలిగిన రాజానగరం నియోజకవర్గంలో కేవలం తొమ్మిది వేల ఓట్లు కలిగిన కమ్మ సామాజిక వర్గం తెలుగుదేశం పార్టీ నుండి సీటు తెచ్చుకొని పరిపాలన కొనసాగించారు. కానీ దశాబ్దాలు గడుస్తున్నా బలహీన వర్గాలకు ఉండటానికి ఇల్లు తాగడానికి నీరు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో గత పాలకులు వైఫల్యం చెందారు దీనివల్ల అత్యధికంగా నష్టపోయింది బలహీనవర్గాలే. ఇలాంటి సందర్భంలో బలహీన వర్గాల ప్రతినిధిగా రాజానగరం నియోజకవర్గంలో 10 సంవత్సరాల నుండి ప్రజల పక్షాన అనునిత్యం పోరాటాలు చేస్తూ ప్రజలకు మేలు చేస్తున్నందుకు తనపై అనేక తప్పుడు కేసులు పోలీసులతో నమోదు చేయించారు. అంతేకాదు రెండు సార్లు బర్ల బాబురావు అనే నాపై హత్యాయత్నం చేయడం జరిగింది. దీనిపై మనం కోరుకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం ప్రజలందరికీ తెలుసు. కారణం రాజానగరం సీటు ఒక్కసారి బీసీలకు వెళ్తే మళ్లీ అగ్రకులాలు పొందడం సాధ్యం కాదు కనుక బీసీ నాయకుడిని అడ్డు తొలగించుకుంటే అగ్రకులాలకు తిరుగుండదని కుట్రలు చేశారు. మీరే గమనించండి తెలుగుదేశం పార్టీ నుండి కమ్మ సామాజిక వర్గం. బిజెపి నుండి కమ్మ సామాజిక వర్గం. కాంగ్రెస్ నుండి కమ్మ సామాజిక వర్గం. జనసేన నుండి కాపు సామాజిక వర్గం. వైసీపీ నుండి కాపు సామాజిక వర్గం. ఇలా అన్ని పార్టీల్లో అగ్రకులాల అధిపత్యం నడుస్తుంది తప్ప అణగారిన వర్గాలకు ఒక్క పార్టీ కూడా రాజానగరం నియోజకవర్గం సీటు ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీని అనేకసార్లు మనకు అంటే



బర్లకు సీట్ ఇవ్వాలని అడగడం వారు మన రిపోర్టులు ఎప్పటికప్పుడు రప్పించుకోవడం బ్రహ్మాండంగా పనిచేస్తున్నావని చంద్రబాబు నాయుడు ప్రశంసంచడం 2024లో బీసీ కోటలో బర్లకి సీటు ఇస్తానని బాబు చెప్పడం ప్రజలందరికీ తెలుసు కానీ ఎన్నికలు సమీపించేటప్పటికీ మళ్లీ అగ్రకులాలకే అగ్ర తాంబూలం వేస్తున్నారు. దీనిపై రాజానగరం నియోజకవర్గంలో ఉన్న బలహీన వర్గాలకు చెందిన నాయకులందరూ తెలుగుదేశం పార్టీ నుండి రెబల్ గా బిసి ఎమ్మెల్యే అభ్యర్థిగా 2024లో పోటీ చేయాలని కోరిన కారణంగా నేను కూడా ఈరోజు వరకు టిడిపి కార్యాలయం నుండి బాబు పిలుపు వస్తుందని చూశాను. కానీ ఇప్పటివరకు రాలేదు గనుక బీసీ నాయకుడుగా నా సత్తా ఏమిటో చూపించాలని టిడిపి రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజానగరం నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలిచిన తర్వాత తిరిగి తెలుగుదేశం పార్టీలోకి వెళతానని బర్ల బాబురావు తెలిపారు.

## డెక్కన్ హెరిటేజ్ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్

### ప్రపంచ వారసత్వ దినోత్సవ వారోత్సవాలు ప్రారంభం



**హైదరాబాద్, ఏప్రిల్14 (నిఘా న్యూస్):** ప్రపంచ వారసత్వ దినోత్సవ వారోత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం చార్మినార్ నుండి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ సర్కిల్ లోని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఏఎస్ఐ) డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డాక్టర్ రోహిణి ప్రారంభించారు. దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డిహెఏటీ) సహకారంతో జెబిఆర్ ఆర్కిటెక్చర్ కాలేజ్(జెబిఆర్ఏసి), వొక్సన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ (డబ్ల్యూఎస్ ఎపి) సహకారంతో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్, ఇండియా(ఐకామోస్ ఇండియా) సౌత్ జోన్ సభ్యులు, తెలంగాణ శిల్పులు, కళాకారుల సంఘం, అశోక స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, సాలార్జంగ్ మ్యూజియం, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డిహెచ్ ఎటీ) మణికొండ వేదకుమార్, ఐకామోస్ ఇండియా సెక్రటరీ నితిన్ సిన్హా, ఐకామోస్ ఇండియా సౌత్ జోన్ ప్రతినిధి జివిఎస్ సూర్యనారాయణ మూర్తి హాజరయ్యారు. ఈనెల 18న అంతర్జాతీయ స్మారక చిహ్నాలు, సైట్‌ల దినోత్సవం(ఐడిఎంఎస్-2024) వారం రోజుల వేడుకలను ప్రారంభించేందుకు ఈ వాక్ నిర్వహించారు. ఐకామోస్ ఇండియా సౌత్ జోన్ సభ్యులు ఎఆర్.మధు వోటేరి నేతృత్వంలో టూర్, హెరిటేజ్ వాక్, తెలంగాణ పర్యాటక శాఖ వారు గైడ్‌లను ఏర్పాటు చేశారు. తెలంగాణ పర్యాటక శాఖ గైడ్‌లు సూర్యకాంత్, ఆనంద్, శ్రీనివాస్ ఈ హెరిటేజ్ వాక్ లో పాల్గొన్నారు. బ్యాడ్జ్ ప్రోగ్రామ్‌ని ఐకామోస్ ఇండియా సభ్యులు డా. వసంత శోభ, కె.ఇందిరా బిందు చందన సమన్వయం చేశారు.

## హరి హరపుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ

**సైనిక్ పురి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** శ్రీ సాయి అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి విషు సందర్భంగా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఆదివారం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం మొదలు అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పావని రెడ్డి అయ్యప్పస్వామి భక్తులు స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాయి మలయ్యప్పస్వామి దేవాలయం చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి జనరల్ సెక్రెటరీ మాదిరెడ్డి హరినాథ్ రెడ్డి, శ్రీ సాయి అయ్యప్ప సేవా ట్రస్ట్ మెంబర్స్, కాలనీవాసులు అధిక సంఖ్యలో హాజరైనారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com